నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 15, జూలై 2025 | 16 పేజీలు







# ప్రతిష్టాత్మక పథకాలకు పెద్దపీట

2 లో..

- కాళేశ్వరాన్ని కూలేశ్వరంగా మార్చిన బిఆర్ఎస్
- ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా?
- గోదావరి నీళ్లు తేవడం సోడాలో నీళ్లు పోసినట్లు కాదు
- దేవాదుల నుండి తుంగతుర్తికి గోదావరి నీళ్లు తెప్పిస్తా
- పేదలకు ఆయుధం రేషన్ కార్డులు
- 2034 వరకు కాంగ్రెస్ దే అధికారం
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి
- రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## రేషన్ కార్డుల పంపిణీ... దేశ చరిత్రలో

# చారిత్రాత్మకం

**80 శాతం నిరుపేదలకు నాణ్యమైన సన్న బియ్యం**

**రేషన్ కార్డుల మంజూరులో నిరక్ష్యం చేసిన గత ప్రభుత్వం : మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

తిరుమలగిరి/తుంగతుర్తి జులై 14 ప్రభాతవార్త : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 18 మాసాలలో ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశాము. రైతుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. 21 వేల కోట్ల రూపాయలు వెచ్చించి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశాం. తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతు భరోసా పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేశాం. సంక్షేమ పథకాల అమలు ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యపడుతుందని నిరూపించాం. గత వానాకాలం, యాసంగి సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చి దేశంలో నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. సన్న బియ్యం పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు.







# ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే..

- ఈ నెల 17న సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల.....?
- నీటి విడుదలపై కసరత్తు చేస్తున్న అధికార యంత్రాంగం
- 552.3 అడుగులకు చేరిన సాగర్ నీటిమట్టం
- ఇన్ఫ్లో 67,713 క్యూసెక్కులు... అవుట్ ఫ్లో 3,632...
- ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న ఆయకట్టు రైతాంగం

14వ పేజీలో..

హుజూర్‌నగర్(గరిడేపల్లి), జూలై 14, ప్రభాతవార్త : నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తుంది. అంతా పరిస్థితి అనుకూలంగా ఉంటే ఈనెల 17న సాగర్ ఎడమ కాలువ కు సాగునీరును అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధం అవుతున్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే అధికార యంత్రాంగం అనుకున్నట్లుగా నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నట్లుగా తెలిసింది. జూన్ చివరి వారం వరకు సాగర్ శ్రీశైలం రిజర్వాయర్‌లో అనుకూలమైన పరిస్థితులు లేకపోవడంతో ఈ ఏడాది ఖరీఫ్‌కి సాగునీరు అందుతుందా అనే విషయంపై రైతాంగం ఆందోళన చెందారు.

# ప్రతిష్టాత్మక పథకాలకు పెద్దపీట

**కాళేశ్వరాన్ని కూలేశ్వరంగా మార్చిన బి ఆర్ ఎస్**

**ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా?**

**గోదావరి నీళ్ల తేవడం సోడాలో నీళ్ల పోసినట్లు కాదు**

**దేవాదుల నుండి తుంగతుర్తికి గోదావరి నీళ్ల తెప్పిస్తా**

**పేదలకు ఆయుధం రేషన్ కార్డులు**

**2034 వరకు కాంగ్రెస్ దే అధికారం**

**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి**

**రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**తిరుమలగిరి/తుంగతుర్తి జులై 14 ప్రభాతవార్త :** పేదలకు అన్నం పెట్టేందుకే సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టగా తట్టుకోలేని భారత రాష్ట్ర సమితి నాయకులు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అవాకులు చివాకులు విసురుతున్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, మూసి ప్రాజెక్టులు పటిష్టంగా ఉన్నాయి, చెక్కుచెదరలేదు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మూడు సంవత్సరాలకే కూలేశ్వరం అయింది. లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు రైతులకు ప్రయోజనాన్ని ఇవ్వడం లేదు. అంతేకాకుండా గత ప్రభుత్వము నిర్మించిన మేడిగడ్డ, సుద్దిళ్ళ, అన్నారం బ్యారేజీలు నిరుపయోగంగా ఉన్నాయి. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం. ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. కులగణన చేసిన రాష్ట్రంగా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచింది. నిరుపేదలు రేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని ఆలోచించాం. కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని నిర్ణయించి కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టాం. రేషన్ కార్డులు పేదలకు ఆయుధం లాంటిదని అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేయడం చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిన అనంతరం జరిగిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 18 మాసాలలో ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశాము. రైతుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. 21 వేల కోట్ల రూపాయలు వెచ్చించి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశాం. తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతు భరోసా పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేశాం. సంక్షేమ పథకాల అమలు ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యపడుతుందని నిరూపించాం. గత వానాకాలం, యాసంగి సీజన్లో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చి దేశంలో నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. సన్న బియ్యం పథకానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. పేదలకు అన్నం పెట్టేందుకే సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టగా తట్టుకోలేని భారత రాష్ట్ర సమితి నాయకులు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అవాకులు చివాకులు విసురుతున్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, మూసి ప్రాజెక్టులు పటిష్టంగా ఉన్నాయి. చెక్కుచెదరలేదు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మూడు సంవత్సరాలకే కూలేశ్వరం అయింది. లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు రైతులకు ప్రయోజనాన్ని ఇవ్వడం లేదు. అంతేకాకుండా గత ప్రభుత్వము నిర్మించిన మేడిగడ్డ, సుద్దిళ్ళ, అన్నారం బ్యారేజీలు నిరుపయోగంగా ఉన్నాయి. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42!! రిజర్వేషన్లు అమలు చేసి తీరుతాం. ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. కులగణన చేసిన రాష్ట్రంగా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచింది. నిరుపేదలు రేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని ఆలోచించాం. కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని నిర్ణయించి కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టాం. రేషన్ కార్డులు పేదలకు ఆయుధం లాంటిదని అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేయడం చారిత్రాత్మక నిర్ణయమని పేదల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వక ఇబ్బందులు ఎదుర్కొన్న పేదలను ఆదుకునేందుకు కొత్తగా రేషన్ కార్డులో అందజేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిన అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ప్రతిష్టాత్మక పథకాలైన సన్నబియ్యము, రేషన్ కార్డుల పంపిణీ పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుస్తుందన్నారు. రాష్ట్రంలో 5.61 లక్షల మందికి కొత్తగా రేషన్



కార్డులు ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా రేషన్ కార్డులలో 26 లక్షల మంది పేర్లు మార్చే విధంగా అవకాశం కల్పించామన్నారు. దీంతో మూడు కోట్ల మంది సన్నబియ్యం తీసుకునే అవకాశం కలిగిందన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలన్నారు. 65 లక్షల స్వయం సహాయక సంఘాలకు 21 వేల కోట్ల రూపాయల రుణ సౌకర్యం కల్పించామన్నారు. వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు ఆర్థిక పరిపుష్టి సాధించేలా చర్యలు తీసుకున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులతో పెట్రోల్ బంకులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేసేలా ప్లాంట్స్ మహిళలతో ఏర్పాటు చేయిస్తూ ఆడబిడ్డలను కోటీశ్వరులుగా చేస్తున్నట్లు పేర్కొన్నారు. వెయ్యి మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వము బెల్ట్ షాపులను పెద్ద ఎత్తున తెరవగా కాంగ్రెస్ ప్రభుత్వము రేషన్ షాపుల్లో సన్నబియ్యం పేదలకు అందించేలా చర్యలు తీసుకుందన్నారు. దీంతో రేషన్ షాపుల వద్ద ప్రజలు పెద్ద ఎత్తున బారులు తీరుతుండడంతో భారత రాష్ట్ర సమితి నాయకులు అనవసరపు విమర్శలు చేస్తూ కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారన్నారు. దేవాదుల నుండి గోదావరి జలాలను తుంగతుర్తికి రప్పించేలా కృషి చేస్తామని తుంగతుర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలము చేసేలా అహర్నిశలు కృషి చేస్తామన్నారు. పేరును ఉదాహరించకుండా మూడు అడుగులు ఉన్న నాయకుడు ఒకరు ముఖ్యమంత్రి ని అడ్డుకుంటామని మాట్లాడడం పట్ల రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. తనను అడ్డుకోవాలని చూస్తే మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి చూస్తూ ఊరుకోడని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అన్నారు. దేవాదుల నుండి గోదావరి జిల్లాలో రప్పించడం సోడాలో నీళ్లు పోసినట్లు కాదని విమర్శించారు. 10 సంవత్సరాలుగా పదవులు అనుభవించి తుంగతుర్తి నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారు స్పష్టం చేయాలని సవాల్ విసిరారు. మూడు అడుగులు ఉన్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ పక్క భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించలేని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పై ముఖ్యమంత్రి మండిపడ్డారు. ఆయనపై వ్యంగ్య బాణాన్ని సీఎం సంధించారు.ఎమ్మెల్యే మందుల సామేలు నాయకత్వంలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు. విమర్శలు మాని అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో చోటు చేసుకున్న అవినీతిని ప్రజలంతా గమనిస్తున్నారని సమర్థించుకునేందుకు భారత రాష్ట్ర సమితి నేతలు చేస్తున్న వ్యాఖ్యలు సరికాదన్నారు. తప్పుడు మాటలు మాట్లాడుతున్న వారిని ప్రాజెక్టు వద్దే ఉరితీయాలి అన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా అని భారత రాష్ట్ర సమితి నాయకులకు ముఖ్యమంత్రి సవాల్ విసిరారు. తుంగతుర్తి నియోజకవర్గానికి సుదీర్ఘ చరిత్ర ఉందని భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, ధర్మబిక్షం, కమలాదేవి తదితరులు నిజాం నవాబుల పాలనకు వ్యతిరేకంగా పోరు సాగించిన విషయాన్ని గుర్తు చేశారు. భూమికోసం భుక్తి కోసం పేదవాడి విముక్తి కోసం వారు జరిపిన పోరాటాలు నేటికీ ఆదర్శనీయమన్నారు. రావి నారాయణరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించిన ఘనత తుంగతుర్తి ప్రాంతానికి దక్కుతుందన్నారు. తెలంగాణ చరిత్రలో నల్లగొండకు మంచి గుర్తింపు ఉందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ఉద్యమాలకు పెట్టిన పేరు నల్లగొండ అంటూ కాంగ్రెస్ పార్టీకి నల్లగొండకు విడదీయరాని బంధం ఉందన్నారు. 2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని, వరుసగా అధికారంలోకి రావడం ఖాయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరుగుతాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గంజాయి లాంటి కలుపు మొక్క అయినా భారత రాష్ట్ర సమితిని స్థానిక సంస్థల ఎన్నికల్లో మట్టి కరిపించాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజాప్రతినిధులుగా గెలిపించే బాధ్యత పార్టీ తీసుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. పార్టీ శ్రేణులను కాపాడుకుంటూ కడుపులో పెట్టుకొని చూసుకుంటామన్నారు. 4 ఎమ్మెల్సీ స్థానాలకు గాను మూడు ఎమ్మెల్సీ లు నల్లగొండ జిల్లాకు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇద్దరు సీనియర్ మంత్రులు, 11 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ తరఫున ఉన్న విషయాన్ని గుర్తు చేస్తూ నల్లగొండ కాంగ్రెస్కు



కంచుకోట అని అన్నారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ అవినీతి పాలనపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రాజెక్టుల అవినీతిలో చోటు చేసుకున్న అంశాలపై చర్చించేందుకు తాను ఎప్పుడు సిద్ధమేనని ఆ పార్టీ నేతలకు సవాల్ విసిరారు. తెలంగాణలో కొత్తగా 3.5 8 లక్షల రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. తెలంగాణలో 95.5 6 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారన్నారు. పేదవారి ఆకలిని తీర్చే గొప్ప ఆయుధం రేషన్ కార్డులు అని అన్నారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన సమయంలో వర్షం వచ్చినప్పటికీ కరెంటు లేకపోయినా సెల్ ఫోన్ లైట్లతో సభలో పాల్గొన్న తుంగతుర్తి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయం దండుగ కాదు పండుగ అని నిరూపించామన్నారు. రైతును రాజు చేసినప్పుడు ఇందిరమ్మ ఆత్మ శాంతిస్తుందని తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ సంతోషంగా ఉంటారన్నారు. ధర్మారెడ్డి పిల్లాయిపల్లి కాల్వ ఎస్ ఎల్ బి సి పూర్తి చేస్తామన్నారు.సభకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అధ్యక్షత వహించారు.

**పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ**

తెలంగాణ రాష్ట్రంలో నేడు పండుగ రోజు అని పేర్కొన్నారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడము పేదలకు వరం లాంటిది అన్నారు. ఐదు లక్షల 61 వేల మంది కి కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు పేదల ఆకలి తీరుస్తున్నట్లు పేర్కొన్నారు. రేషన్ కార్డులలో కొత్త పేర్లు చేర్చే అవకాశాన్ని కూడా కల్పించిన ఘనత కాంగ్రెస్కు దక్కిందన్నారు. గడచిన వానాకాలం, యాసంగి సీజన్లో 281 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశంలోనే రికార్డు స్థాయిలో ధాన్యం పండించినట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. చెరువుల మరమ్మతులకు నిధులు మంజూరు చేయిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు.

**రాష్ట్ర రోడ్లు అండ్ భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ**

కోట్లాది రూపాయలు వెచ్చించి రహదారుల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. 12 వేల కోట్లతో రహదారులను అభివృద్ధి చేశామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీలు శంకర్ నాయక్, అద్దంకి దయాకర్, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మురళి నాయక్, బాలు నాయక్, వేముల వీరేశం, అధికారులు తదితరులు పాల్గొన్నారు. 5.30 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. 3.75 కోట్ల ఖర్చుతో నాగారంలో తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులకు, నాలుగు కోట్లతో నాగారంలో మండల పరిషత్తు భవన నిర్మాణ పనులకు, 3.50 కోట్ల రూపాయల ఖర్చుతో నాగారంలో పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వెలుగు పల్లిలో పదివేల మెట్రిక్ టన్నుల సామర్థం గోదాముల నిర్మాణానికి గాను శంకుస్థాపన చేశారు.1170.00 లక్షల వ్యయంతో ఈ గోదామును నిర్మిస్తున్నారు. పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి లక్ష్మణ్ భారీ నీటిపారుదల సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సివిల్ సప్లై కమిషనర్ డిఎస్ చౌహాన్ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ శాసనమండలి చైర్మన్ గుప్తా సుఖేందర్ రెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పటేల్ పర్యటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఫైనాన్స్ కమిషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ఫైనాన్సిల్ నెంబర్ సంకపల్లి సుధీర్ రెడ్డి. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ శంకర్ నాయక్ ఎమ్మెల్యేలు వేముల వీరేశం బత్తుల లక్ష్మారెడ్డి కుంభం అనిల్ కుమార్ రెడ్డి బీర్లా అవిలయ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అందం సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# తిరుమలగిరి సాగర్ మండలంలో ముఖ్య నాయకులతో సమావేశం

నిర్వహించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జులై 15:** ప్రభుత్వం అధికారంలోకి వచ్చి18 నెలలు కావస్తున్న ప్రజలకు ఇచ్చిన హామీలు అందజేయక పోవడంలో ప్రభుత్వం విఫలం అయింది అని మాజీ శాసన సభ్యులు నోముల భగత్ కుమార్ అన్నారు సోమవారం స్థానిక శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బి ఆర్ ఎస్ ముఖ్య నాయకుల సమావేశం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు రాష్ట్రంలో నడిచేది ప్రజా పాలనా కాదు.. పేదలను దోచుకొనే పాలనా కాంగ్రెస్ అన్నారురానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తిరుమలగిరి మండలంలోని నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి అని సూచించారు నియోజకవర్గం లో గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధే కానీ ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు అన్నారుఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదల పొట్ట కొట్టి కాంగ్రెస్ నాయకులు కడుపు నిపుకుంటున్నారు అన్నారుగత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రజల సురక్షి తం..ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రౌడీయిజం, ప్రశ్నించే గొంతులను అణచివేస్తున్నారు అన్నారు పోయింది అధికారం మాత్రమే.. తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం



ఖాయం.అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిడిగం నాగయ్య, బిఆర్ఎస్ నాయకులు కేతావత్ బిక్ష య నాయక్మేకపోతుల కార్తిక్ వీరబోయిన మల్లికార్జున్ కొత్తపల్లి శీను మూడవత్ రామారావు స్వామి నాయక్ జటావత్ స్వామి నాయక్ ఇస్లావత్ సీత నాయక్ జటావత్ ప్రకాష్ రిగి రవి జూపల్లి గోపి బొడ్డు రాజు బొడ్డు రవి గంగరాజు కాంసాన పురుషోత్తం దుబ్బ కోటేష్ లింగాల మొగులయ్య ఆవుల రామలింగయ్య నేనావత్ వెంకటరామ ముని జటావత్ చందర్ హనుమంతు పోలేపల్లి సత్యం రాజు బాలు శివ శ్రీను పసుపులేటి లింగయ్య శ్రీరామ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# హామీలను అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: మాజీ ఎమ్మెల్యే భగత్



**హాలియా, ప్రభాతవార్త, జూలై 14:**

హామీలను అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం హాలియాలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకంటే ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు పరచడంలో విఫలం అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకుందన్నారు. ప్రజా,రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసి, గ్రామాలలో స్థానిక ఎన్నికల కోసమే అరకొరగా రైతుల ఖాతాలలో రైతు భరోసా డబ్బులు జమ చేశారని అన్నారు. గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై పోలీసులతో అక్రమ కేసులు పెట్టి హింసిస్తున్నారని అక్రమ కేసులకు భయపడేది లేదని, కార్యకర్తలకు అండగా ఉండి కాపాడుకుంటామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ఉర్లగొండ వెంకయ్య వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్లు ఉడుతూరి శ్రీనివాసరెడ్డి సురభి రాంబాబు మాజీ వార్డ్ మెంబర్ ఎల్లయ్య పంగ లక్ష్మణ్ ఆవుల సైదులు చేగొండి కృష్ణ యాదవ్ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులకు అస్వస్థత

**దేవరకొండ, జులై 14, ప్రభాతవార్త :** మండలంలోని ముదిగొండ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో సోమవారం ఫుడ్ పాయిజన్ తో 35 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన దేవరకొండలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఆదివారం రాత్రి విద్యార్థినిలకు బగారా చికెన్ తో భోజనం పెట్టారు. భోజనం తిన్న తర్వాత పాఠశాలలోని కొంతమంది బాలికలు కడుపునొప్పితో బాధపడుతూ విరేచనాలు అయ్యాయి. సోమవారం ఉదయం అల్పాహారంగా పులిహోర తిన్న విద్యార్థినిలు కడుపునొప్పి రావడం, వాంతులు చేసుకోవడంతో దేవరకొండ , తూర్పుపల్లి ప్రభుత్వ ఆస్పత్రులలో చేర్పించారు. ఈ ఆస్పత్రులలో వైద్య సేవలు పొందిన బాలికల ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రు లు ఊపిరి పీల్చుకున్నారు.

**సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్**

పాఠశాలలో సరైన పారిశుద్ధ్యం , ఆహార పదార్థాల నాణ్యత లోపించడం వల్లే ఈ ఘటన జరిగిందని విద్యార్థి సంఘాలు ఆరోపించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఫుడ్ పాయిజన్ బారిన పడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన విషయాలలో రాజీ పడేది లేదని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి.

**ఫుడ్ పాయిజన్ పట్ల మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఆగ్రహం**

వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న రేవంత్ సర్కార్ మొద్దు నిద్ర వీడడం లేదని , కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో, హాస్టల్స్ నిర్వహణపై ఏమాత్రం శ్రద్ధ లేకపోవడం విద్యార్థులకు శాపంగా మారిందని సోమవారం ఒక ప్రకటన ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 1100





మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి అయ్యారని, 60 మంది విద్యార్థులు మరణించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు చనిపోతున్న ఒక సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదన్నారు. కెసిఆర్ హయంలో విద్యావ్యవస్థ ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. ముదిగొండ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను ఈ సందర్భంగా ఆయన కోరారు. కనీస పర్యవేక్షణ లోపించడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఇలాంటి సంఘటనలు జరగడం బాధాకరమన్నారు. గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించకపోవడంతోనే పాఠశాల నిర్వాహకులు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు.

## నేరాలు-దారుణాలు

# ఆలేరులో దొంగల బీభత్సం

తాళం వేసిన ఇండ్లు టార్గెట్



**ఆలేరు జులై 14 ప్రభాతవార్త,** ఆలేరు నగర పురపాలక సంఘం ఆదర్శ నగర్ లో దొంగలు హల్ చల్ చేసిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఆలేరు ఎస్ హెచ్ ఓ, సీఐ కొండల్ రావు తెలిపిన ప్రకారం.పర్వతం చిన్న, వాన రాశి వెంకట్ ఇండ్లలో దొంగతనం జరిగింది. దొంగలు అర్ధరాత్రి సమయంలో తాళాలు వేసి ఉన్న ఇండ్లను ఎంచుకొని దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ సంఘటనలో 15 తులాల వెండి, 3.5 గ్రాముల బంగారు నగలు ఎత్తుకెళ్లారు. అదృష్టవశాతూ విలువైన ఆభరణాలు, నగదు సామాగ్రి దొంగతలకు చిక్కకపోవడం అదృష్టం. ఇద్దరు యువకులు కాలినడకన వచ్చి రెండు ఇండ్లలో దొంగతనం పడినట్లు సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. క్లూస్ టీం దొంగతనాలు జరిగిన ఇండ్లలో వేలిముద్రలు సేకరించినట్లు, దొంగతనాలు జరిగిన ఇండ్లను. పరిశీలించినట్లు తొందరలోనే దొంగలను పట్టుకుంటామని తెలిపారు.. ఆలేరు పట్టణంతో పాటు మండలంలో ఆయా గ్రామాలలో ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లినట్లయితే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ,ఇండ్లలో ఖరీదైన ఆభరణాలు ఉంచకూడదు.తెలిపారు.

# గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

**భువనగిరి రూరల్ జులై 14 ప్రభాతవార్త**



భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లు(41) గుండెపోటుతో మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా మంచాల పీఎస్ పరిధిలో నివాసం ఉంటున్న వెంకటేశ్వర్లు జాతిలో నొప్పి రావడంతో యశోద ఆసుపత్రి ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ కుమారస్వామి తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నట్లు సమాచారం.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**చౌటుప్పల్, జూలై 14 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట గ్రామ శివారులో అశోకా ఇంజనీరింగ్ కళాశాల మేయిన్ గేటు పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం సోమవారం పోలీసులు కనుగొన్నారు. పెట్రోలింగ్ మొబైల్-1 వాహన ఇంచార్జీ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తు తెలియని మగ వ్యక్తి సుమారుగా 35 నుంచి 40 సం.రాల మధ్య వయస్సు కలిగి ఉన్నాడని, కళాశాల ప్రధాన గేటు సమీపంలో గల బస్టాప్ వద్ద కూర్చుని చనిపోయి ఉన్నాడన్నారు. ఎరుపు రంగులో ఉన్న వ్యక్తి చేతులకు పచ్చబొట్టు ఉందన్నారు. కోల ముఖం, ఐదు ఫీట్ల ఎత్తు కలిగి ఎరుపు తెలుపు చెక్స్ కలర్ షర్ట్ ధరించి, బ్లూ కల్ లోయర్ పాయింట్ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని చౌటుప్పల్‌లోని మార్చురికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు సిఐ మన్మధకుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# రామచంద్రరావు స్వాగతం పలికిన ఎంఆర్పిఎస్ నాయకులు

**చిట్యాల, జులై 14, ప్రభాతవార్త** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు నల్గొండ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా చిట్యాల పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి మేడి శంకర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ మాదిగ, నోముల పురుషోత్తం మాదిగ, మేడి కృష్ణ మాదిగ, మేడి అర్జున్ మాదిగ, జోగు ప్రవీణ్ మాదిగ, నల్ల రమేష్ మాదిగ తదితరులు ఉన్నారు.

# బహుజన ఘన మన పుస్తకావిష్కరణ

మునగాల జులై 14 ప్రభాతవార్త

బహుజన గణ మన పుస్తకాన్ని పలువురు బహుజన వక్తలు స్థానిక గ్రంథాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన ఘన మన పుస్తకాన్ని కోదాడ ప్రాంతానికి చెందిన రచయిత జులూరు గౌరీ శంకర్ రచించినట్లు తెలిపారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో 104 కులాలకు చెందిన బహుజనులు నేటికీ రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారని, జనాభాలో 70 శాతం ఉన్న బహుజనులు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో సరైన న్యాయం జరగక వెనకబాటుతనానికి గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా బహుజనులు అంతా చైతన్యమై తమ వర్గానికి



జరుగుతున్న అన్యాయాన్ని రాజ్యాంగ హక్కులకు లోబడి పోరాడి సాధించేందుకు ముందుకు కదులుతూ యుద్ధం మొదలు పెట్టేందుకు బహుజన బిడ్డల్ని చైతన్యం చేసేందుకు బహుజన జన గణ మన పుస్తకం ఎంతగానో ఉపకరిస్తుందని వారన్నారు. బహుజనుల ఐక్యతకు , వారిలో పోరాట ఉద్యమ ఆకాంక్షలు రగిలించేందుకు, జులూరిగౌరీ శంకర్ చక్కటి పుస్తకాన్ని రచించడం అభినందనీయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వందిరి నాగిరెడ్డి, బీ ఆర్ఎస్ నాయకులు సుంకరి అజయ్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, విశ్రాంత ఉద్యోగులు అర్వపల్లి శంకర్, ఒరుగంటి రవి, దేవబత్తిని లలిత దేవి, ఉప్పుల యుగేందర్ రెడ్డి, ఉడుం కృష్ణ, వేనేపల్లి వీరబాబు, సిరికొండ శ్రీను, పొనుగోటి .రంగా, గంధం సైదులు, కోల. ఉపేందర్, గడ్డం లింగయ్య పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న ఎస్పీ



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 14

తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న జిల్లాలోని నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీశ్రీ రామలింగేశ్వర స్వామిని సోమవారం నల్గొండ ఇంటెలిజెన్స్ ఎస్పీ పి.శిరిష కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. స్వామి వారి గర్భాలయంలో ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు. అనంతరం ప్రధానాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఇంటెలిజెన్స్ ఎస్పీకి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా క్షేత్ర విశిష్టతను ఆలయ ఈఓ నవీన్ కుమార్, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ వారికి వివరించారు. ఆలయ ప్రాంగణములో కలియ తిరిగి పరిసరాలను ఆస్వాదించి గొప్ప ఆధ్యాత్మిక అనుభూతికి లోనయినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ పై అప్రమత్తంగా ఉండాలి



నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 14

విద్యార్థులు డ్రగ్స్ పై అప్రమత్తంగా ఉండాలని నషా ముక్త్ భరత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్, మోటివేషనల్ స్పీకర్ గూడూరు అంజిరెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం నార్కెట్ పల్లి మండలం అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్, మిషన్ పరివర్తన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాల అలవాటు వల్ల జరిగే అనర్థాలను వివరించారు. యువకులు తమ లక్ష్యాలను చేరుకునేందుకు ఉత్తమమైన స్నేహితులను ఎంచుకొని మంచి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రకాష్, కావేరి, అనురాధ, శ్రీదేవి, రాములమ్మ, లక్ష్మా రెడ్డి, లక్ష్మమ్మ, లింగయ్య, విజయ్ కుమార్, నుస్రత్, బాలాభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

కోదాడ, జులై 14, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని ద్వారకుంట గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ నాయకుడు కెప్టెన్ వెంకటి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా తనది నిరుపేద కుటుంబం కావడంతో సోమవారం గ్రామంలోని ట్రాక్టర్ యూనియన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో చౌడం హనుమంతరావు, గోపు సైదులు, ఊపి, ముట్టేని సతీష్, పిట్టల సైదులు, వేమ సైదులు, జానయ్య, పత్తిపాక శేఖర్, వీరబాబు, భాష బోయిన గోపి, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు నోట్ బుక్స్ పంపిణీ



అనంతగిరి జులై 14 ప్రభాత వార్త:

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలో గల ఉన్నత ప్రాథమిక పాఠశాల 200 మంది విద్యార్థులకు సోమవారం ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు నోట్ బుక్ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు హాజరై విద్యార్థులకు నోట్ బుక్స్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఐ కొల్లు శ్రీనివాసరావు, ఎస్వీ విద్యాసంస్థల వైస్ చైర్మన్ గద్దె రఘు, త్రిపురవరం స్కూల్ అసిస్టెంట్ దాములూరు సుబ్బారావు గత పది సంవత్సరాలుగా ఆశాజ్యోతి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఉచిత బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వేంపటి వెంకటేశ్వర్లు, హెచ్ఎం చలసాని శేఖర్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బావ సింగ్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుంకర వీరమ్మ, అధ్యాపకులు జ్యోతి, వెంకటేశ్వర్లు, రాంబాబు, సత్యనారాయణ, హుస్సేన్, గ్రామస్తులు గుండ్లపల్లి వెంకన్న, నందిగామ శ్రీనివాస్, మేకల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లల్లో సంస్థాన్ సస్యశ్యామలం :

సంస్థాన్‌నారాయణపురం, జులై 14 ప్రభాతవార్త

చర్లగూడెం రిజర్వాయర్ పూర్తి అయితే రానున్న రెండేళ్లల్లో చౌటుప్పల్, నారాయణపురం మండలాలు సస్యశ్యామలం అవుతాయని డిసిసి కార్యదర్శి ఏపూరి సతీష్ అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నారాయణపురం, చౌటుప్పల్ మండలాల రైతులకు సాగునీరు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిరంతరం ఇరిగేషన్ అధికారులతో సమావేశాలు, సంప్రదింపులు నిర్వహిస్తూ ఈ ప్రాంతానికి సాగునీరు తెచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. మండలంలోని వావిళ్లపల్లి పరిధిలోని గోసుగుండు అటవీ ప్రాంతంలో ఒకటిన్నర టీఎంసిల కెపాసిటీ సామర్థ్యం గల రిజర్వాయర్‌ను నిర్మించి అక్కడి నుంచి చౌటుప్పల్ మండలంలోని డి.నాగారం సమీపంలో 4 టీఎంసిల సామర్థ్యం గల మరో రిజర్వాయర్‌ను నిర్మించి సుమారుగా 6500ల ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.





## మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన

నడిగూడెం, జూలై 14, (ప్రభాతవార్త):



స్థానిక కొల్లు లక్ష్మీ నరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ అధ్యక్షతన మొన్న తంజావూరు సోమవారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ఆదేశానుసారం మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఇటీవల శిక్షణ పొందిన స్థానిక కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా. కొల్లు శ్రీనివాస్ చేత ప్రొజెక్టర్ సహాయంతో మాదక ద్రవ్యాల ఉపయోగం వలన కలిగే దుష్ప్రభావాలు, పర్యవసానాలను వివరించడంతో పాటు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్లు డాక్టర్ జాన్ పాషా, కర్నాటి శ్రీధర్ , అధ్యాపకులుకృష్ణ, మహేష్, ఈశ్వర్, ఉపేందర్, వేంకటేశ్వరరావు, నగేష్, మదార్, శ్రీనివాసరావు, ధనుంజయ, తేజ శ్రీ, మని, హేమ, శైలజ తో పాటు అధ్యాపకేతర సిబ్బంది సుజాత, వెంకటేశ్వర్లు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు అన్యాయం

నడిగూడెం, జూలై 14, (ప్రభాతవార్త



: ము ఖ్య మం ౦ త్రి ఆ ౦ ౦ గ ఆ ౦ రి నియోజకవర్గం తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి వస్తున్న సందర్భంగా ముందస్తు సిపిఎం నాయకులను అరెస్టు చేశారు. సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుని అక్రమ అరెస్టులతో ఆపలేరని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకై పోరాటం చేస్తామని ప్రజల సమస్యలను రైతుల సమస్యలైన యూరియా కొరత నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిపిఎం జిల్లా నాయకత్వం వినతి పత్రం ఇవ్వాలని నిర్ణయించుకోగా జిల్లావ్యాప్తంగా సిపిఎం పార్టీ నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి బెల్లం కొండ సత్యనారాయణ తో పాటు సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## గర్జనకు తరలిన దివ్యాంగులు

నడిగూడెం, జూలై 14, (ప్రభాతవార్త):

సూర్యాపేటలో సోమవారము నిర్వహించిన వికలాంగుల మహా గర్జనకు మండలం నుండి దివ్యాంగులు తరలి వెళ్లారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా సమావేశానికి వస్తున్న నేపథ్యంలో తరలి వెళ్లారు. ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు మోషే జండా ఊపి ప్రారంభించారు. దివ్యాంగుల పెన్షన్ 4000 నుండి 6 వేలకు పెంచాలని కోరారు. సమస్యలు పరిష్కరించాలని మహా గర్జన నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గురవయ్య, కృష్ణమూర్తి, కళింగ రావు, సైదులు, కిన్నెర రఘుపతి, సాయిబాబా, సీతారాములు, పుల్లయ్య, లింగయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక ఆవిష్కరణ

నడిగూడెం, జూలై 14, (ప్రభాతవార్త):

రాష్ట్ర మాజీ బీసీ కమిషన్ సభ్యుడు, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్, ప్రముఖ కవి, బహుజన కవి, నడిగూడెం వాసి జులూరు గౌరీ శంకర్ రచించిన బహుజన గణ మన అనే దీర్ఘ కవిత గ్రంధాన్ని మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారము ఆవిష్కరించారు. కవితా గ్రంథ ఉద్దేశాన్ని వివరించారు. నడిగూడెం, సిరిపురం తదితర గ్రామాలలో గ్రంథ ఆవిష్కరణలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ సత్యనారాయణ, కత్తి వెంకటేశ్వర్లు, మిరాజ్ ఉద్దీన్, మోలానా, వి ఎల్ ఎన్ చారి, పర్వతాలు, ఖలీల్ అహ్మద్, శ్రీదేవి, శోభన్ బాబు, వెంకటాచారి, కళావతి, ఉపేందర్, చలపతి, లక్ష్మయ్య, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# గీత కార్మికులకు రావాల్సిన ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

*భువనగిరి రూరల్ జులై 14 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిలో ప్రమాదానికి గురై మృతి చెందిన, శాశ్వత, తాత్కాలిక వికలాంగులైన గీత కార్మికులకు మంజూరైన ఎక్స్ గ్రేషియా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని జయరాములు కోరారు. సోమవారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గీత కార్మికులకు రావాల్సిన ఎక్స్ షియా చెల్లించాలని గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోలగాని జయరాములు మాట్లాడుతూ అన్ని వృత్తులలోఅత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత అని గత్యంతరం లేని పరిస్థితులలో కుటుంబాల పోషణ కోసం గీత కార్మికులు కొనసాగిస్తున్నారని మన జిల్లాలో సంవత్సర కాలంలో 103 మంది ప్రమాదాలకు గురై ఎక్సైజ్ ఆఫీసులో దరఖాస్తు చేసుకోగా 98 మందికి ఎక్స్ షియా మంజూరు అయ్యాయని కాగా సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు బాధితులకు అందకపోవడంతో బాధిత కుటుంబాలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు. అంతటి అశోక్, సంఘం జిల్లా నాయకులు పాండాల మైసయ్య, మట్ట బాలరాజు, గడ్డమీది సోములు, మచ్చ భాస్కర్ ముఖేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనాటి బాలలే రేపటి భావి భారత పౌరులు

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

*వలిగొండ జులై 14 ప్రభాతవార్త*



ఈనాటి బాలలే భావి భారత పౌరులు అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన ఈనాటి బాలలే రేపటి భావి భారత పౌరులు అనే కార్యక్రమాన్ని మానవ హక్కుల పరిరక్షణ, సంక్షేమ అవగాహన సంస్థ వారిచే నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో విలువలను పెంపొందించవలసిన అవసరం ఉందని ప్రతి ఒక్కరి తమ స్వార్థాన్ని వీడి పక్కవారికి సహాయం చేసే లక్షణాలను పెంపొందించుకోవాలని, ఉన్నత విలువలు ఉంటే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుందని అన్నారు. ఇతరుల హక్కులను ఎవరు కాల రాయవద్దని, పిల్లలు, యువత మంచి మార్గంలో నడవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్రవ్యాప్తంగా మూడున్నర లక్షల మంది ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు రావడం జరిగిందన్నారు. ప్రభుత్వ బడుల్లో చదివిన వారు ఉన్నత స్థానాల్లో ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మాధవాచారి, ఎంఈఓ సుంకోజు భాస్కర్, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల కోసం ఆశాజనకమైన పరికరం ఆవిష్కరణ

*బీబీనగర్, జూలై 14 ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రిలో వికలాంగుల కోసం అధునాతన ఫుట్ ప్రోస్థెసిస్ పరికరాన్ని సోమవారం ఆవిష్కరించారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ బీబీనగర్ ఎయిమ్స్, డి ఆర్ డి ఎల్, డి ఆర్ డి ఓ సహకారంతో ఏ డి ఐ డి ఓ సి ఫుట్ ప్రోస్థెసిస్ ను డి ఆర్ డి ఎల్ డాక్టర్ జి. ఏ. శ్రీనివాస్ మూర్తి, ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అహం తేమ్ శాంతా సింగ్ లు ఆవిష్కరించారు. ఈ పరికరం దేశీయంగా రూపొందించబడిందని బయో మెకానికల్ గా ధ్రువీకరించబడినట్లు తెలిపారు. ఈ పరికరం భారతదేశం లో లక్షలాది మంది వికలాంగులకు ఆశాజనకమైన భవిష్యత్తును సూచిస్తుందని తెలిపారు. ఈ పరికరం దేశీయ డిమాండ్ తీర్చడమే కాకుండా సరసమైన అధిక పనితీరు సూచిస్తుందని తెలిపారు. మనదేశంలోనే ఉత్పత్తి కావడంతో దిగుమతి చేసుకోవాల్సిన అవసరం ఉండదని, అంగవైకల్యాలు ఉన్న వ్యక్తులకు సామాజిక ఆర్థికంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరికరం 125 కిలోల వరకు బరువును తట్టుకునేలా దీర్ఘకాలికంగా భద్రంగా ఉండే పరికరంగా ఉంటుందని తెలిపారు. అందరికీ సరసమైన ధరకు లభిస్తుందని, రోజువారి కార్యకలాపాలకు అధిక పనితీరులకు ఉపయోగపడుతుందని వివరించారు. ఈ పరికరాన్ని దిగుమతి చేసుకుంటే 2 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని మనదేశంలో అంత ఖర్చు పెట్టవలసిన అవసరం ఉండదని ఇకపై దిగుమతిపై ఆధార పడవలసిన అవసరం ఉండదని వివరించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎల్ విశిష్ట శాస్త్రవేత్త డైరెక్టర్ డాక్టర్ జి ఏ శ్రీనివాస్ మూర్తి, రిటైర్డ్ శాస్త్రవేత్త ఎమ్మెస్సార్ ప్రసాద్, ఎయిమ్స్ ఫ్యాకల్టీ శాస్త్రవేత్తలు డాక్టర్ జె జాన్ రోజారియో జెగరాజ్, ఆర్. సంతోష్, ఆర్. గోపికృష్ణ, డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, డాక్టర్ వై రంజిత్ కుమార్, డాక్టర్ సందీప్ ధోలే, డాక్టర్ దీపాంకర్ సతపతి, డాక్టర్ సయ్యద్ ఇఫ్తేకర్, డాక్టర్ దీపక్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొనగా ఈ కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ లింబో కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ వర్చువల్గా పాల్గొన్నారు.

# వర్షాల కోసం మహాశివుడికి జలాభిషేకం

*ఆత్మకూరు(ఎం), జూలై 14 ప్రభాతవార్త:*

వర్షాలు సకాలంలో కురవాలని కోరుతూ శివుడుని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గుండెగాని ఐలయ్య గౌడ్ వేడుకున్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివుడికి మహిళలు జలాభిషేకాలు ఘనంగా నిర్వహించి ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రాన్ని పటిస్తూ మహా శివుడిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే పాడి పంటలు బాగా పండుతాయని తద్వారా వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికే రైతు వెన్న ముఖని, అలాంటి రైతు సుఖంగా జీవించకుంటే పరిపాలన కూడా అస్తవ్యస్తంగా మారుతుందన్నారు. అందుకే వర్షాలు కురిసి రైతు చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, యువజన సంఘాల సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.






# వర్షాలు పడాలని కప్పతల్లి ఆటలు

*..బీబీనగర్, జూలై 14 ప్రభాతవార్త:*



ముఖం చాటేసిన వర్షాల కోసం మానవ ప్రయత్నాలు మొదలయ్యాయి. జూన్ మొదటి వారంలో పడాల్సిన వర్షాలు పడకపోవడంతో వర్షాలు కురవాలి వాన దేవుడా... పంటలు బాగా పండాలి వాన దేవుడా అంటూ పాటలు పాడుతూ కప్పతల్లి ఆటలు ఆడారు. ఈ పూజలు మండలంలోని గొల్లగూడెం గ్రామంలో నిర్వహించారు. చిన్నారులు అంతా కలిసి రోకలి పట్టుకొని వాడవాడలా తిరుగుతూ వర్షాలు కురవాలని నీళ్లు పోస్తూ వరుణ దేవుని వేడుకుంటూ ఇంటింటికి తిరిగారు. సందర్భంగా చిన్నారులపై బిందెలతో నీళ్లు పోశారు. మహిళలు పెద్ద ఎత్తున వర్షం కోసం పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలు ఆడారు. వర్షం కోసం దేవుళ్లను ప్రార్థిస్తూ పాటలు పాడారు. అనంతరం గ్రామంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని లక్ష్మీ మ్రనరసింహస్వామి, దుర్గమ్మ ఆలయాల వద్ద ఆ ఊరి గ్రామస్తులు జల అభిషేకాలు నిర్వహించి, బండపై పాశం పోసి నాకుతూ విచిత్ర రీతిలో మొక్కలు చెల్లించుకున్నారు. వానలు కురవాలి, పంటలు సమృద్ధిగా పండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిట్టా సునీత, గుండెబోయిన పద్మ, రాణి, లత, యాస అండమ్మ, టి. బాలమ్మ, జి. భారతమ్మ, గండు రాణి, మేకల సునీత, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఘనంగా సన్మానించిన చందుపట్ల వెంకటేశ్వర్లు

*భువనగిరి ,జులై 14 ప్రభాతవార్త :*



తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు నియమితులైన సందర్భంగా ప్రముఖ బీజేపీ నేత, భువనగిరి జిల్లా సీనియర్ నాయకుడు చందుపట్ల వెంకటేశ్వర్లు సన్మానం చేశారు .రాజకీయ వర్గాల్లో ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషికి వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతినిత్యం కృషి చేయాలని కార్యకర్తలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా రామచంద్రరావుకు శాలువా కప్పి, సాంప్రదాయ పద్ధతిలో సన్మానించడం విశేష ఆకర్షణగా నిలిచింది. పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఆర్థిక సహాయం అందజేసిన పింగల్ రెడ్డి

*బీబీనగర్, జూలై 14 ప్రభాతవార్త:*

మండలంలోని కోడూరు గ్రామంలో ఇటీవల ముస్నెబోటుతో మరణించిన గడ్డం మురళి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మురళి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ముస్కే జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాన సత్యనారాయణ, ఉపాధ్యక్షులు దొనకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జేరిపోతుల బాలయ్య, కోశాధికారి ఈసారపు కృష్ణ, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బింగి శ్రీనివాస్, జేరిపోతుల చిన్న బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అధ్యక్షునికి ఘన స్వాగతం పలికిన నాయకులు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 14*

బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన ఎన్. రామచందర్ రావు తొలిసారిగా నల్లగొండ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్న సందర్బంగా మార్గమధ్యలో నార్కట్పల్లిలో బిజెపి మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా స్వాగతం పలికారు.ఆయనకు శాలువాలు పూల మాలలతో సన్మానించి అధ్యక్ష పదవి చేపట్టిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం పూర్వ రాష్ట్ర కార్యదర్శి పజ్జూరి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు బిల్లకంటి శ్రీకాంత్, అక్కెనపల్లి సత్తయ్య, పురుషోత్తం రెడ్డి, సీనియర్ నాయకులు పాల్వాయి భాస్కరరావు, మాజీ మండలాధ్యక్షుడు కొరివి శంకర్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, నల్లగొండ నాగరాజు, పల్లెర్ల నాగరాజు, పాలకూరి రమేష్, మండల ఉపాధ్యక్షులు బామండ్లపల్లి ఉపేందర్, మల్లెబోయిన రామలింగం, పంజాల శేఖర్, కార్యదర్శులు వనం శంకర్, నడింపల్లి పార్థసారథి, గండికోట శ్రీకాంత్, కొత్త మహేష్, శివ, కల్లూరి కార్తీక్ ,యాట చంద్రశేఖర్ ,నూతనంగా పార్టీలో చేరిన బండారు రవీందర్ ,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాల తోనే నేటి తరానికి మెరుగైన ఉపాధి అవకాశాలు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 14*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో కాంపేటస్ ఫార్మా ట్రైనింగ్ సెంటర్,హైదరాబాద్ వారి సహకారంతో ఫార్మా మరియు లైఫ్ సైన్సెస్ రంగాల తీరుతెన్నులు మరియు ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ నేటి తరానికి నైపుణ్యాలు ప్రామాణికమని,వారికే మెరుగైన ఉపాధి అవకాశాలు సాధ్యమని అన్నారు. నిత్య విద్యార్థులుగా మెరుగుపరుచుకుంటూ మేలైన అవకాశాలను దక్కించుకోవాలని కోరారు. కాంపిటస్ సంస్థ ప్రతినిధి ఆర్ ఎన్ దీపక్ వర్మ మాట్లాడుతూ నేడు ఫార్మా మరియు లైఫ్ సైన్సెస్ రంగాలలో ఉపాధి అవకాశాలు, జీవన నైపుణ్యాలు, ఇంటర్వ్యూ విధానంను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా॥ప్రేమ్సాగర్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ డైరెక్టర్ డా॥తిరుమల, కోఆర్డినేటర్ డా॥అభిలాష, తదితర అధ్యాపకులు,బయోటెక్నాలజీ,బయో కెమిస్ట్రీ,ఆర్గానిక్ కెమిస్ట్రీ ఫార్మా,బాటని విద్యార్థులు పాల్గొన్నారు.

## మురళి మృతి పట్ల సంతాపం



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జులై 14*

మండలంలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామానికి చెందిన చిరుమర్తి మురళి అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆయన మరణ వార్త తెలిసిన నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సోమవారంమురళి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించారు.ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటామని వారిని పరామర్శించారు.

## కెజిబివి పాఠశాలను సందర్శించి మండల అధికారులు



*చండూరు,14జూలై,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలోగల కెజిబివి పాఠశాలను సోమవారం మండల ప్రత్యేక అధికారి నాగమల్లేశ్వర్‌రావు,ఎంపిడివో బి.యాదగిరి సందర్శించారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం ,పాఠశాలలో పారిశుధ్యం



తదితర వాటిని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు శుచిగా నాణ్యమైన భోజనం అందించాలని,పాఠశాల పరిసరాలు,వంట గది ,సరుకులు,వంటపాత్రలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని నిర్వాహకులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ మంజులతో విద్యార్థుల సమస్యలపై చర్చించారు.

## సిపిఎస్‌ను రద్దు చేయాలి: యుటిఎఫ్



*నాంపల్లి,14జూలై,ప్రభాతవార్త:*

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని టిఎస్ యుటిఎఫ్ నాంపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్‌రెడ్డి,కుటుంబ సంక్షేమనిధి జిల్లా కన్వీనర్ ,కార్యదర్శి గేర నరసింహ అన్నారు.సోమవారం వారి ఆధ్వర్యంలో నాంపల్లి మండల సభ్యత్వ నమోదు,జనరల్ ఫండ్ క్యాంపెనింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతూ అధ్యయనం,అధ్యాపనం సామాజిక స్పృహ లక్ష్యాలతో హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా టిఎస్‌యుటిఎఫ్ పని చేస్తుందన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అక్రమ డిప్టేషన్‌లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని,ఉపాధ్యాయులపాలిట శాపంగా మారిన సిపిఎస్ రద్దు చేసి పాతపెన్షన్ వర్తింపజేయాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రమోషన్లు, 010కింద జీతాలు,కారుణ్య నియామకాలు,పెండింగ్ డిఏ తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు యుటిఎఫ్ సభ్యతం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జింకల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న,ఉపాధ్యక్షులు కృష్ణవేణి,కోశాధికారి శ్రవణ్‌కుమార్,ఎఫ్ డబ్ల్యూ కన్వీనర్ యాదయ్య,సీనియర్ నాయకులు లక్ష్మణ్ ,మోడల్ స్కూల్ జిల్లా బాధ్యులు వెంకటేశ్వర్లు,కెజిబివి ఎస్ఏ అరుణ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు ఈనెల 31వరకు గడువు

*నాంపల్లి,14జూలై,ప్రభాతవార్త:*

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్‌లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు ప్రభుత్వం గడువు పెంచిందని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్,ప్రిన్సిపాల్ గంధం మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.ఎలాంటి అపరాధరుసుము లేకుండా 31 వ తేదీవరకు ప్రవేశాలు పొందవచ్చని,ఆసక్తి ,అర్హత కలిగిన అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పూర్తి వివరాలకు కళాశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎస్.శ్రీనివాస్ 9160389007ను సంప్రదించాలని తెలిపారు.




## అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ అందజేత



*చండూరు,14జూలై,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపల్ కేంద్రంలోగల 1వ వరాడ్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఇబ్బంది కలుగకుండా భారతీయ జనాతాపార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ తన సొంతడబ్బులతో ఫ్యాన్‌ను బహుకరించారు.వార్డులో ప్రజల సమస్యలదృష్ట్యా తనవంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.అనంతరం అంగన్వాడీకేంద్రంలో ఇతర సమస్యలగురించి తెలుసుకున్నారు.సొంత భవనంలేనికారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి,పట్టణ ప్రధాన కార్యదర్శి భూతరాజు స్వామి,ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం,కోశాధికారి మంచుకొండ సాగర్,దోటి లింగస్వామి,అంగన్వాడీ టీచర్లు పి.సునీత,ఎస్.జగదీశ్వరి,బి.కేదారి,ఆయా ఎస్‌కె మునిషా బేగం,సరస్వతి,సంధ్య,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు పంపిణి



*చండూరు రూరల్,14జూలై,ప్రభాతవార్త:*

మండలపరిధిలోని పుల్లెంల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పెండెం సత్యమ్మ జ్ఞాపకార్థం పెండెం కృష్ణ సోమవారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో ఉట్కూరి సుధాకర్‌రెడ్డి,పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయరాలుసరస్వతి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమవతి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఊరు చెరువుకు మరమ్మత్తులు



*చండూరు రూరల్,14జూలై,ప్రభాతవార్త:*

శాసన సభ్యులు రాజగోపాల్‌రెడ్డి సహకారంతో ఉడుతలపల్లి గ్రామ ఊరచెరువు అలుగు మరమ్మత్తులకోసం ఓఅండ్ ఎం నిధులనుండి 7లక్షల 50వేల రూపాయలు మంజూరుకాగా,సోమవారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి పనులకు శంకస్థాపన చేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, పల్లె వెంకన్న,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సాగర్‌రెడ్డి, మాజీ సర్పంచులు సాపిడి రాములు,మేకల వెంకట్, ఇరిగి రాజు, గంట తులశయ్య,మత్స్య సొసైటీ చైర్మన్ చిలుముల రమేష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుషిపాక శంకర్,మెరుగు జానయ్య,ఇరిగేషన్ డిఈఈ కాసీం,ఏఈ రఘు, పంచాయతీ కార్యదర్శి శంకర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధికి యువకుల నైపుణ్యాలు చాలా అవసరం

**మాజి జెడ్పిటిసి జటంగి వెంకట లక్ష్మమ్మ నర్సయ్య యాదవ్..!!**



**ప్రభాత వార్త కేతేపల్లి జూలై 14** ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం సందర్భంగా మాజీ జెడ్ పిటిసి లక్ష్మమ్మ వెంకట నరసయ్య యాదవ్ మాట్లాడుతూ యువత కేవలం బట్టి చదువులకు పరిమితం కాకుండా అన్ని రంగాలలో నైపుణ్యం సాధించడం ద్వారా వారి సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగు పరుచుకోవచ్చు, ఏదైనా పనిలో తగినంత నైపుణ్యం అనేది నిరుద్యోగం మరియు ఉపాధి లేకపోవడానికి పరిష్కారంగా ఉంటుంది. ప్రస్తుతం కంప్యూటర్ యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆర్థిక వ్యవస్థలను పునర్నిర్మించినందును, సాంకేతిక, వృత్తి విద్య, శిక్షణ యువతను భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నైపుణ్యాలతో సన్నద్ధం చేయాలి, యువత కేవలం సాధారణ చదువుతోపాటు ఐటిఐ పాలిటెక్నిక్, వ్యవసాయ సంబంధిత శిక్షణ, టెక్నికల్ కోర్సులు, కళలు, చేతివృత్తులు శిక్షణ అనే కోర్సుల ద్వారా వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలి ఇవి దేశ అభివృద్ధికి పాటుపడేలాగా ఉండాలి, గాంధీ గారు సాధారణ విద్యతో పాటు ఎవరి కాళ్ళ మీద వాళ్ళు నిలబడాలి అనే ఉద్దేశంతో వృత్తి విద్య కు కూడా ప్రాధాన్యతని ఇచ్చారు. మన దేశ యువత వివిధ రకాల నైపుణ్యాలను సాధించి ప్రపంచం మొత్తం వివిధ రంగాలలో సేవలు అందిస్తున్నారు ఇది మన దేశానికి ఎంతో గర్వకారణంగా చెప్పుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా యువకులలో ఉన్న ఆసక్తులకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి పరచడానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నేటి వరకు ఎప్పుడు పాటుపడుతూనే ఉంది. నేడు తెలంగాణ ప్రభుత్వంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ స్థాపించడం కోసం ప్రణాళికలు రచిస్తూ నిరుద్యోగం అరికట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.




# నిరంతర సాధనతోనే విజయం

*ప్రభాత వార్త నకిరేకల్ జూలై 14*

ప్రముఖ మెజీషియన్ జి. రామకృష్ణ నిరంతర సాధన తోనే విద్యార్థులు చదువులో,ఇతర రంగాల్లో విజయంసాధిస్తారని ప్రముఖ మెజీషియన్ జి. రామకృష్ణ చెప్పారు,నకిరేకల్ లోని ఉద్దీపన వి.వి.యం పాఠశాల, జెడ్పి ఉన్నత పాఠశాలల్లో నకిరేకల్ లయన్స్ సెంటీనియల్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన యాంటీ డ్రగ్స్ సెల్ ఫోన్ ఎడిక్షన్ నివారణ అవగాహన సదస్సుల్లో మాట్లాడారు, ఓటమికి కృంగిపోకుండా లోపాలు తెలుసుకొని రెట్టించిన ఉత్సాహంతో విద్యార్థులుముందుకెళ్లాలన్నారు, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను రివిజన్ చేసుకుంటే అందులోని అంశాలు గుర్తుండి పోతాయని, పరీక్షల్లో విజయం సాధించేందుకు ఇది దోహద పడుతుందన్నారు, గంజాయి, మాదకద్రవ్యాలకు బానిసలు అయితే శరీరకంగా, మానసికంగా, సామాజికంగా కృంగిపోతారని, జీవితాలు నాశనం అవుతాయని చెప్పారు,సెల్ఫోన్లో మంచిని మాత్రమే తీసుకొని అదేపనిగాదిని వాడకాన్నితగ్గించుకోవలని, పుస్తక పఠనంపై విద్యార్థులు ఆసక్తి



పెంచుకోవాలని మెజీషియన్ రామకృష్ణ కోరారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎం జె ఎఫ్ మోహన్ రెడ్డి యానాల పి జి డిస్ట్రిక్ట్ గ్రాం చైర్మన్ లయన్ అశోక్ రావిరాల, చాటర్ ప్రెసిడెంట్ లయన్ రజినీకాంత్ రెడ్డి యా నాల అధ్యక్షుడు కందాల ప్రేమ్చంద్ రెడ్డి, సెక్రటరీ కందాల వెంకటరెడ్డి, లయన్ యానాల రాంరెడ్డి, లయన్ బూత్కూరి వెంకట్ రెడ్డి, మరియు లైన్ మిత్రులు.జడ్పీ హెచ్ఎం కే. రాములు, సత్యవతి బాణాల, ఉద్దీపన వివియం పాఠశాల హెచ్ఎం భద్రయ్య పాల్గొన్నారు.

# ఎలాంటి పర్మిషన్ లేకుండా నడుస్తున్న క్రషర్ మిల్లు

**నిద్రపోతున్న అధికార యంత్రాంగం**

**రోగాల బారిన పడుతున్న రామచంద్రపురం కాలనీవాసులు**



**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 14** కేతేపల్లి మండలం చీకటి గూడెం గ్రామానికి చెందిన రామచంద్రపురం కాలనీవాసులు, క్రషర్ మిల్లు నుండి వెలువడు తున్న శబ్దంతో భయపడుతున్న రామచంద్రపురం కాలనీ వాసులు, ఎన్ హెచ్ 65 రహదారి పక్కన ఒక కంకర మిల్లును ఏర్పాటు చేశారు, దానికి సంబంధించిన ఎలాంటి అనుమతులు లేకుండా మున్సిపాలిటీ పర్మిషన్ గాని, ఎమ్మార్వో పర్మిషన్ గాని,లేదు అక్రమార్గంలో దోచుకుంటున్న క్రషర్ యజమాని, కషార్ లోపల నుండి రోడ్డుకి ఎదురుగా రావడంతో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు, తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన, పలుసారు క్రషర్ యజమానికి చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని చెబుతున్నారు,వీరిపై అధికారులు తక్షణమే స్పందించి క్రషర్ను తొలగించాలని కాలనీవాసులు చెప్తున్నారు,

# ఉద్దీపన పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

*ప్రభాతవార్త నకిరేకల్ జూలై 14*



నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నర్సరీ నుండి సెవెంత్ క్లాస్ వరకు ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్యను అందిస్తున్న ఉద్దీపన వివియం పాఠశాలను మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సందర్శించారు, ఉపాధ్యాయులతో విద్యార్థులతో ప్రత్యేకంగా ఆయన మాట్లాడారు, ఉపాధ్యాయులకు విద్యార్థులకు సలహాలు సూచనలు అందించారు,తరగతి గదులను పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగారు, సమాధానాలు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం మంచి సంకల్పంతో ఉద్దీపన ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు అందించడం హర్షించదగ్గ విషయమని అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు తెలిపారు. 300 మంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడంతోపాటు భోజన వసతి ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో ఉద్దీపన ఫౌండేషన్ కోఆర్డినేటర్ చెరుకు సతీష్ పాఠశాల కరస్పాండెంట్ గంగాధరి భద్రయ్య ప్రైమరీ హెడ్మాస్టర్ శేష గోని రామయ్య ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ నాయకులు



**చిట్యాల, జూలై 14, ప్రభాతవార్త** సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డు పంపిణీ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. సభకు వెళ్లిన వారిలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, మేడిశెట్టి ఉమా శంకర్, బొబ్బల రామిరెడ్డి, పోకల అశోక్, యేసు రత్నం, దేశపాక రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, కుక్కల మోహన్, ఇబ్రహీం, బెల్లి సత్తయ్య తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*చిట్యాల, జూలై 14, ప్రభాతవార్త*



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, టిబి లక్షణాలు వ్యక్తులను గుర్తించి ఆశా కార్యకర్తలకు తెలియజేసినట్లయితే వారి నుండి నమూనాలు సేకరించి వ్యాధి నిర్ధారణ చేయవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సత్యా నరేష్, సామాజిక ఆరోగ్య అధికారి నర్సింగరావులు అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో టీబీ ముక్తభారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఎం పి ఓ సత్యనారాయణ, ఏ సి డి పి ఓ దీపా వెంకటమ్మ , ఎంఈఓ సైదా నాయక్, మున్సిపల్ మేనేజర్ ఫాతిమా, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్, శ్రీలత, పద్మ, రేణుక తదితరులు ఉన్నారు.

# కట్టంగూర్ ఎంపీపీఓగా స్వరూపారాణి

*కట్టంగూర్, జూలై 14, ప్రభాతవార్త*



కట్టంగూరు మండల పరిషత్ కార్యాలయం నందు నూతన ఎంపీఓ గా కె.స్వరూపారాణి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. కాగా స్వరూప రాణి మునుగోడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి కట్టంగూరు మండలమునకు విచ్చేసినందున వీరిని ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు శాలువాతో సత్కరించి, శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, సీనియర్ అసిస్టెంట్ మద్ది సులోచన, కట్టంగూరు మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు కె. జయసుధ, మాజీ అధ్యక్షులు కట్టేబోయిన పెద్దయ్య యాదవ్, శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మన్నెం వెంకటేశ్వర్లు, టి.సాయి కృష్ణ యాదవ్, వడ్డకొండ అశోక్ గౌడ్, వివిధ గ్రామాల కార్యదర్శులు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం పలికిన నాయకులు

*చిట్యాల, జూలై 14, ప్రభాతవార్త*



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కు చిట్యాల లో ఆ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు వేసి, శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం రామచంద్ర రావు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నకిరేకంటి మొగులయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, మాస శ్రీనివాస్, చిక్కిలమెట్ల అశోక్, కన్నెబోయిన మహాలింగం, రుద్రవరం లింగస్వామి, కూరెళ్ళ శ్రీను, బోడిగే అశోక్, పల్లె వెంకన్న, కందాటి చంద్రారెడ్డి, గంజి గోవర్ధన్, పీక వెంకన్న తదితరులు ఉన్నారు.

# మండల ప్రత్యేకాధికారులు వారి పరిధిలోని కె జి బి వి లు పాఠశాలలను సందర్శించాలి

విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి తప్పనిసరిగా

మధ్యాహ్న భోజనం తనిఖీ చేయాలి

భవిత కేంద్రాల మెటీరియల్ స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ తప్పనిసరి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త జూలై 14** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు.ప్రస్తుతం వాతావరణం వేసవి లాగ ఉన్నందున భవిత సెంటర్లో, కేజీబీవీ స్కూళ్లలో మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని,మండల విద్యాశాఖ అధికారులు,విద్యాశాఖ సిబ్బందిని కోరారు. మండల ప్రత్యేక అధికారులు భవిత సెంటర్లలో వచ్చిన మెటీరియల్ ను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లో సంతకం చేయాలని చెప్పారు.అనంతరం పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ (దీనినిగి) ఆధ్వర్యంలో రూపొందించిన డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కాగా ఈ సోమవారం మొత్తం (138) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు (82),జిల్లా అధికారులకు (56) వచ్చాయి. అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, స్పెషల్ కలెక్టర్ సీతారామారావు, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,గృహ నిర్మాణ పీడీ రాజకుమార్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి , పరిశ్రమల శాఖ అధికారి కోటేశ్వరరావు జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు .

# ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

మండల విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం

ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జిల్లెల్ల ఇది రాములు




**పెద్ద అడిశర్లపల్లి, 14 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జిల్లెల్ల ఇది రాములు..అన్నారు. సోమవారం నాడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేల సమస్యలు పరిష్కరించాలని ఎంఈఓ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు సరైన మౌలిక సదు పాయాలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని.పేద,మధ్య తరగతి కుటుంబాల ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుకునే విద్యార్థులకు టాయిలెట్స్,మరుగుదొడ్లు తరగతి గదులలో ఫ్యాన్స్ లైట్స్ త్రాగునీరు వంట గదులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు వస్తున్న కూడా రాష్ట్రంలో విద్య రంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వ విద్య రంగాన్ని భ్రష్టు పట్టిస్తూ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ కొమ్ము కాస్తుంది అన్నారు.అదేవిధంగా ప్రభుత్వ బడులలో పేద మధ్య తరగతి విద్యార్థులను చేర్పించాలని ప్రచారాలు ఆర్భాటాలతో చేస్తున్నారు తప్ప ఆచరణలో ముందుకు సాగడం లేదని ఉన్నారు. పూర్తిస్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేక విద్యావ్యవస్థ కుంగుబాటు అవుతుందని తక్షణమే పూర్తి స్థాయిలో మండల విద్యాశాఖ అధికారులను కేటాయించి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవాలని లేదంటే రాబేయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కమిటీ సభ్యులు పొట్ల రాకేష్,రమేష్, ఆంజనేయలు, మనోహర్, మహేష్, అరుణ్, శివ, యశ్వంత్, శ్రీకాంత్, నాగరాజు, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ




# దేవరకొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘట బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్



**నల్గొండ రూరల్ జూలై 14, ప్రభాతవార్త:** దేవరకొండ నియోజక వర్గం లోని ముదిగొండ గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ బాలిక పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో సుమారు 15 మంది గిరిజన బాలిక విద్యార్థులు అనారోగ్యం పాలయ్యారని సమాచారం. ఈ ఘటనపై వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, అన్ని వైద్య ఖర్చులను ప్రభుత్వం భరించాలని విజ్ఞప్తి చేశారు.

# మతపరమైన రిజర్వేషన్లకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే.."

సంక్షేమ పథకాలు అందాల్సింది పేదలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాదు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు ..




**నల్గొండ .ప్రభాతవార్త .జూలై 14** కాంగ్రెసు పార్టీ ఎన్నికలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంను విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో మతపరమైన రిజర్వేషన్లకు భారతీయ జనతా పార్టీ వ్యతిరేకమని తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో కల్పించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి జిల్లాల పర్యటనలో భాగంగా మొట్టమొదటి పర్యటన నల్గొండ జిల్లా నుండే ప్రారంభించారు నల్గొండ జిల్లా నేను పుట్టిన జిల్లా అని ఉద్యమాలకు నిలయం నా నల్గొండ జిల్లా అని కొనియాడారు.నల్గొండ పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా యన్. రామచంద్ర రావు పాల్గొని ఈ విధంగా మాట్లాడారు.గత ప్రభుత్వం రెండు దఫాలుగా అధికారంలో ఉండి ప్రజలను ఏ విధంగా అయితే మోసం చేసిందో ఈ ప్రభుత్వం కూడా అదే విధంగా మోసం చేస్తుంది అని ధ్వజమెత్తారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ నుండి పోటీ చేసే అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. కష్టపడితే విజయం బీజేపీ పార్టీదే నని తెలిపారు.గతంలో ఒక్క యం ఎల్ ఏ వున్న బిజేపీ పార్టీకి నేడు ఎనిమిది మంది ఎమ్మెల్యేలు గెలిచాం, ఎనిమిది మంది ఎంపీలం గెలిచాం. ముగ్గురం శాసన మండలి సభ్యులు గెలిపించు కున్నారని అన్నారు.. తెలంగాణలో బీజేపీ పార్టీకి మంచి పరిస్థితిలు ఉన్నాయి అని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క హామీని అమలుపర్చలేక విఫలమైంది అని ఎద్దేవ చేశారు. హామీలను అమలు చేయలేని ప్రభుత్వంపై పోరాడాలి అని ప్రజలు, కార్యకర్తలు రోడ్ ల మీదకు వచ్చి ప్రభుత్వం పై పోరాడాలి అప్పుడే కాంగ్రెస్ పార్టీ ఉనికి లేకుండా పోయింది అని అన్నారు.అవినీతి ప్రభుత్వముకు స్వస్థి చెప్పాలి అని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయడం లేదనీ విమ ర్శించారు. కేంద్రం ఇచ్చే నిధులను దుర్వినియగం చేస్తూ ప్రజలను తప్పుదారు పట్టిస్తున్నారు అని విమ ర్శించారు కేంద్రం నుండి వచ్చే నిధుల గురించి ప్రజలకు తెలియపర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వంకు కోరారు.రాష్ట్రంలో బియ్యం ఇస్తుంది మోదీ ప్రభుత్వం కాదా అని నేను రేవంత్ రెడ్డిని అడుగుతున్నాను, గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చేది కేంద్రం కాదా అని నేను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ను అడుగుతున్నాను రేవంత్ రెడ్డి స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులతో చెలగాటం ఆడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ,రైతులను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం,రైతు బంధుకు ఎగనామం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం రైతురుణ మాఫీనీ పూర్తి స్థాయిలో అమలు పరచకుండా మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు .బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.కామారెడ్డి డిక్లరేషన్ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ పార్టీనీ నిద్రపోనియం, మేము కూడా నిద్రపోము అని రామచందర్ రావు కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి,మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం సునీతా రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లెబోయిన శ్యామ్ సుందర్, బిజెపి నాయకులు పిల్లి రామరాజు యాదవ్, దళితమోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, చింత సాంబమూర్తి, గోలి మధుసూదన్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్,కట్ట సుధాకర్ రెడ్డి, కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, బీజేపీ నాయకులు బండారు ప్రసాద్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గోపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పెద్ది రమేష్ గౌడ్



**కట్టంగూర్ జూలై 14, ప్రభాతవార్త,** గోపా(గౌడ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్) నల్లగొండ జిల్లా ఎగ్జి క్యూటివ్ మెంబర్ గా కట్టం గూర్ మండల కేంద్రానికి చెందిన పెద్ది రమేష్ గౌడ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గౌడ హాస్టల్లో జరిగిన జిల్లా కమిటీ నూతన సర్వసభ్య సమావేశంలో పెద్ది రమేష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా పెద్ద రమేష్ గౌడ్ నల్లగొండ జిల్లా కేంద్రంలో భారతీయ జీవిత బీమా సంస్థలో విధులు నిర్వహిస్తున్నా రు. ఈ సందర్భంగా పెద్ది రమేష్ గౌడ్ మాట్లాడుతూ గోపా విస్తరణ కు నియోజకవర్గ, మండల కమిటీల ఎంపికకు నిరంతరం కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన గోపా సభ్యులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పెద్ది రమేష్ గౌడ్ కు అభినందనలు తెలియజేశారు.

# గిన్నీస్‌బుక్ రికార్డ్ గ్రహీత పిచ్చయ్యకు సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 14 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లికి చెందిన కళాకారుడు, గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత డాక్టర్ గుంటి పిచ్చయ్యను సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రజాభవన్ (టౌన్‌హాల్)లో స్పందన నాట్యకళామండలి అధ్యక్షుడు కొట్టు లక్ష్మినారాయణబాబు ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కళా కారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్పందన నాట్య కళామండలి గౌరవ అధ్యక్షులు గొట్టె వెంకటరామయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది కళాకారులు



తమ కళాప్రదర్శనల ద్వారాప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న ఎంతో మంది కళాకారులు జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించి ఎన్నో బహుమతులు, బిరుదులు సంపాదించారని అన్నారు. సన్మాన గ్రహీత గుంటి పిచ్చయ్య పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘిక నాటకాలు, ఏకపాత్రాభి నయం, నృత్యరూపకాలతో ప్రతిభను ప్రదర్శించి గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు దక్కించుకోవడం హుజూర్‌నగర్ ప్రాంతానికి గర్వకారణం అన్నారు. ఈ సందర్బంగా ఆయనకు స్పందన నాట్యకళా మండలి పుష్ప కిరీటం, షీల్డ్ మెడల్, శాలువా, సన్మానపత్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ధూళిపాల రామకృష్ణ ప్రసాద్, గోపనబోయిన వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ బలరాంరెడ్డి, కంబాల శ్రీనివాస్, ధర్మారి వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, గోపు చెలీనమ్మ, కోలా శ్రీనివాస్, చిలకరాజు లింగయ్య, కొట్టు రాము, వేల్పుల మోష, ఇందిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదాతలుగా మారండి

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 14 ప్రభాతవార్త



రక్తదానం చేయడం ద్వారా ప్రాణాపాయస్థితిలో ఉన్నవారికి ప్రాణాలు కాపాడి ప్రాణదాతలుగా మారాలని జన చైతన్య ట్రస్ట్ నిర్వాహకులు పారా సాయి, పిల్లి శివశంకర్‌లు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చంద్రునాయక్ అనే పేషెంట్‌కు ఏబి పాజిటివ్ రక్తం అవసరం కాగా ట్రస్ట్ నిర్వాహకులను సంప్రదించగా డోనర్ జనిగ వినయ్ యాదవ్‌తో మాట్లాడి రక్తాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్స రానికి మూడుసార్లు ఆరోగ్యవంతమైన వ్యక్తి రక్తాన్ని దానం చేస్తే వేరొకరికి అది వారికి ప్రాణాపాయ స్థితిలో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రమేష్, జయంత్, కాశీ విశ్వనాథ్, కె.సాయి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

## ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్‌రెడ్డి

చింతపల్లి,14జూలై,ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పిఆర్‌టియు టిఎస్ పని చేస్తుందని ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం చింతపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో వివిద పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ పిఆర్‌టియు సంఘం ఒక విశ్వాసం, ఒక భరోసాతో ముందుకు వెళుతుందని రాష్ట్రంలో 80శాతం ఉపాధ్యాయుల మెంబర్‌షిప్ కలిగిన అతిపెద్ద సంఘంగా కొనసాగుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. ప్రతి రోజు వారి సమస్యలను ప్రభత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్తూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల పోస్టుల భర్తీకి, ప్రమోషన్‌లకై సిఎం వద్దకు ఫైల్‌వెళ్లే విదంగా స్వయంగా కృషి చేస్తామన్నారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, 010ద్వారా వేతనాలు, 317ఫైల్ క్లియరెన్స్ వచ్చేవిదంగా కృషి చేస్తున్నారని, పెండింగ్ బిల్లులకోసం 1200కోట్లు





రిలీజ్ అయ్యేవిదంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. కొద్దిరోజులక్రితం 180కోట్లతో మెడికల్ బిల్లులన్ని క్లియర్ చేయించి ఉద్యోగ సంఘాలతో జెఎసిగా ఏర్పడి పెండింగ్ డిఏలు, మెరుగైన పిఆర్‌సి ఇప్పించడానికి ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ కృషివల్ల త్వరలోనే ఉపాధ్యాయులందరికీ కార్పొరేట్ స్థాయిలో చికిత్సకోసం హెల్త్ కార్డు వస్తుందని తెలిపారు. 2003ఉపాధ్యాయుల పాత పెన్షన్‌కోసం సిపిఎస్ రద్దు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందనానరు. బిఈడి అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్ఎం ప్రమోషన్లు వచ్చేవిదంగా కృషి చేస్తూ, కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేవిదంగా సంఘం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుకోసం స్వయంగా ఎమ్మెల్సీ పాల్గొని ఉపాధ్యాయుని ప్రోత్సహిస్తూ గతంలో ఎప్పుడూ లేనివిదంగా పెద్ద ఎత్తున విద్యార్థులు పాఠశాలలో చేరేవిదంగా కృషిచేయడం జరిగిందన్నారు. పాఠశాలలో ఫ్రీ కరెంట్, స్కావెంజర్ నియామకం పిఆర్‌టియు కృషివల్లే జరిగిందన్నారు. పాఠశాలలో కనీస మౌలికవసతులు కల్పించేవిదంగా సంఘం ప్రాతినిధ్యం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం శ్రీ సాయిబాబా సన్నిధి దేవాలయంలో ప్రత్యే పూజలు నిర్వహించారు. అలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతంపలికి శాలువాతో సత్కరించి బాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి బసవరాజ్ శ్రీనివాస్, మండల గౌరవాధ్యక్షులు మారెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు కృష్ణారెడ్డి, యాదయ్య, ఝాన్సీ, రమాదేవి, పద్మావతి, పాల్గొన్నారు.

## సూర్యాపేటకు తరలిన బిజెపి నేతలు



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 14 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లాకేంద్రంలో బిజెపిపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ నారపురాజు రాంచందర్‌రావు పర్యటన సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా సమా వేశానికి సోమవారం హుజూర్‌నగర్ పట్టణ బిజెపి అధ్యక్షుడు కొండా హరీష్‌గౌడ్ నాయకత్వంలో పలువురు బిజెపి నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కొండా హరీష్‌గౌడ్ మాట్లాడుతూ బిజెపి కొత్త అధ్యక్షుడు నారపురాజు రాంచందర్‌రావు నేతృత్వంలో బిజెపి పార్టీ జిల్లాలో అభివృద్ధి చెందుతుందని అలాగే జిల్లా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఉద్యమ కార్యాచరణ ఉంటుందని రాబోయే ఎన్నికలలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్ర అధ్యక్షుడి నేతృత్వంలో నేతలంతా ఐక్యంగా కృషి చేసి ముందుకు వెళతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చింతలపూ డి ఉమామహేశ్వరరావు, కుందూరు కోటిరెడ్డి, ఇంటి రవి, కొల్లోజు నాగేంద్రచారి, మేళ్లచెరువు లక్ష్మణ్, కంటు నాగరాజు, జనార్ధన్‌రెడ్డి, మురళి, అరవింద్‌సింగ్, ధే నుమకొండ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుంభం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

మునుగోడు జూలై 14 ప్రభాత వార్త

నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మునుగోడు ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో సోమవారం అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు,



ఎంపీటీసీలు, మండల నాయకులు, పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్‌దార్ల జిల్లా సదస్సుకు బయలుదేరిన నాయకులు



కొండమల్లేపల్లి,14జూలై,ప్రభాతవార్త:

చేయూత ,వికలాంగుల పెన్షన్‌లు పెంచాలని మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాలో జరిగిన విహెచ్‌పిఎస్ చేయూత, పెన్షన్‌దార్ల జిల్లా సదస్సుకు ఎమ్మార్పిఎస్, ఎమ్మెస్పీ, బిహెచ్‌పిఎస్ చింతకుంట్ల గ్రామపంచాయతీతోపాటు కొండమల్లేపల్లి మండలంలోని వివిద గ్రామాలనుండి ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు ఎదుల్ల ఎల్లయ్య ఆధ్వర్యంలో బయలుదేరారు. కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు ఎదుళ్ల ఎల్లయ్యమాదిగ, చింతకుంట్ల గ్రామశాఖ అధ్యక్షుడు వస్కుల శ్రీనివాస్ మాదిగ, దోనియాల గ్రామశాఖ అధ్యక్షులు అందుగుల శ్రీనుమాదిగ, ఎదుళ్ల పెద్ద అంజయ్య మాదిగ, మారుపాక రాములుమాదిగ, పంది చిన్న ఎల్లయ్య, ఎదుల పెద్ద వెంకులు మాదిగ, పంది లక్ష్మయ్య మాదిగ, తాళ్ల అంజయ్య ముదిరాజ్, ఆదిరాల జయమ్మమాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ విచ్చేసిన సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సోమవారం సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి విచ్చేసారు. ఈసందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం అనంతరం ఇటీవల ఎన్ఎఎస్ ఫలితాల్లో దేశంలో ఎంపిక అయిన 50జిల్లాలో జనగామకు చోటు దక్కిన నేపథ్యంలో నాస్(ఎన్ఎఎస్) పరీక్ష కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణను, క్షేత్ర స్థాయిలో వివిధ పాఠశాలలో ఎలా అమలు చేసారో పీపీటీ ద్వారా విద్యాశాఖ అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి స్వయంగా కలెక్టరెట్‌లోని వివిధ విభాగాల అధికారులను, ఎక్కడెక్కడ ఏశాఖకి ఛాంబర్‌లు కేటాయించారో తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు



పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# పాఠశాలలో ఉన్న గట్టును తొలగించాలని కలెక్టర్‌కు వినతి

### -రాష్ట్ర కమిటి సభ్యులు ఖమ్మంపాటి శంకర్

*మిర్యాలగూడ, జూలై 14 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గట్టు ఉండడంతోవిషపూరితమైన పాములు, తేళ్లు సంచరిస్తూ విద్యార్థినిలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని ఎస్ఎఫ్ఐఅల్ ఇండియా కమిటి సభ్యుడు ఖమ్మంపాటి శంకర్ అన్నారు. సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐఅధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు అడుకోవడానికిఅట స్థలం లేక మానసిక శారరీక దృడత్వాన్ని కోల్పోతున్నారని, గిరిజన బాలికల పాఠశాలలో పురుష ఉపాధ్యాయుడుఉండడంతో విద్యార్థినిలు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే మహిళా ఉపాధ్యాయురాలను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అకారపు నరేష్, తెలంగాణ రాష్ట్ర కమిటి సభ్యుడు కుర్రా సైదానాయక్, జిల్లా సహాయకార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్టీయు టీఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వాల నమోదు

### పిఆర్టీయు మండల అధ్యక్షులు మద్దిరాల నిరంజన్ రెడ్డి


*మాడుగులపల్లి, జులై 14 ప్రభాత వార్త*



ప్రోగ్రెస్సివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ పిఆర్టీయు మాడుగులపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాడు మండలంలోని, చర్లగూడెం, భీమన పల్లి, ఆగమోత్కూర్, కల్వలపాలెం, తోపు చర్ల, మాడుగులపల్లి మొదలగు పాఠశాలల, ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి సభ్యత్వాల నమోదు కార్యక్రమం చేపట్టినట్లు, పిఆర్టీయు మాడుగులపల్లి మండల శాఖ అధ్యక్షులు మద్దిరాల నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో 80 శాతం ఉపాధ్యాయుల మెంబర్షిప్ కలిగిన అతిపెద్ద సంఘంగా కొనసాగుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక యూనియన్ పి ఆర్ టీ యు మాత్రమే నని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయు ల బదిలీలు, 010 ద్వారా వేతనాలు, 317 ఫైల్స్ కి క్లియరెన్స్ వచ్చే విధంగా కృషి చేశారని, పెండింగ్ బిల్లులు కోసం 1200 కోట్లు రిలీజ్ అయ్యేవిధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నారని, కొద్ది రోజుల క్రితమే,180 కోట్లతో మెడికల్ బిల్లులన్నీ క్లియర్ చేయించిన ఉపాధ్యాయ సంఘం కేవలం పి ఆర్టీయు మాత్రమేనని, 2003 ఉపాధ్యాయుల పాత పెన్షన్ కోసం, సిపిఎస్ రద్దు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లు, బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు పిఎస్ హెచ్ఎం ప్రమోషన్లు వచ్చే విధంగా కృషి చేస్తున్నది, కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నది, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు కోసం స్వయంగా ఎమ్మెల్సీ పాల్గొని ఉపాధ్యాయుని ప్రోత్సహిస్తూ గతంలో ఎప్పుడు లేనివిధంగా పెద్ద ఎత్తున విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా కృషి చేస్తున్న ఒకే ఒక్క ఉపాధ్యాయ సంఘం పిఆర్టీయు ఒక్కటే అని మాట్లాడారు. కార్యక్రమం లో వారితో పిఆర్టీయు మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ రావుఫ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నన్నూరు నాగిరెడ్డి, జిల్లామహిళా అసోసియేట్ అధ్యక్షులు వనం పద్మ, జిల్లా బాధ్యులు అలుగుబెల్లి వేణుగోపాల్ రెడ్డి, ఇటిక్యాల శేఖర్ రెడ్డి, మండల బాధ్యులు సునీత, సోమనాథ్, నాగార్జున రెడ్డి, గ్యార శ్రీనివాసు తదితరులున్నారు.

# తీన్మార్ మల్లన్న పై దాడి బీసీలు సహించరు

*మిర్యాలగూడ. జూలై 14 ప్రభాతవార్త*



బీసీలను ఏకం చేసి వారికి రాజ్యాంగ పరమైన పదవులు దక్కాలని... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లిస్తున్న పన్నుల నుంచి సంక్షేమం రిజర్వేషన్ల పేరిట బీసీలు వాటాలను పొందే విధంగా చైతన్యపరుస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై ... జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత అనుచరులు దాడి చేయటాన్ని బీసీ సమాజం సహించ బోధని... బీసీ సంఘాల నేత, ఎమ్మెల్సీ మల్లన్న వ్యక్తి సహాయకులు బొమ్మన బోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. జాగృతి నేతలు క్యూ న్యూస్ ఆఫీస్ కు చేరుకొని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, సిబ్బందిపై దాడి చేసి గాయపరిచి హత్యాయత్నానికి పాల్పడ్డారని ఆరోపిస్తూ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు జయ ప్రకాష్, తిరుమలగిరి సురేందర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వెనుకబాటుకు నెట్టి వేయబడిన బీసీ, ఇతర సామాజిక వర్గాలకు రాజకీయాల్లో ప్రియారిటి దక్కాలని రియాల్టీ మల్లన్న చేస్తున్న పోరాటం ప్రజలు గుర్తించి ఎక్కడికి వెళ్లిన అతనికి ఘన స్వాగతం పలుకుతూ తమ నాయకుడు వచ్చాడని భరోసాగా ఉంటున్న వేళ జాగృతి నేతలు బీసీ సమాజాన్ని భయపెట్టించే విధంగా కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు క్యూ న్యూస్ ఆఫీసులో విధ్వంసం చేశారని మండిపడ్డారు. బీసీ సమాజంపై అటాక్ చేస్తే ఉద్యమం ఆగక పోగా మరింత ఉధృతంగా మారుతుందని చెప్పారు. రానున్న రోజుల్లో బీసీలు తెలంగాణ రాష్టంలో రాజ్యాధికారం చేపట్టడం ఖాయమని ఇలాంటి దాడలకు ప్రయత్నిస్తే పరిణామాల తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట కడారి వెంకట్ యాదవ్ ఉన్నారు.




# ఐడి కార్డులు అందజేత

### గణేష్ మాస్టర్‌కు ఘన సన్మానం

*మిర్యాలగూడ, జూలై 14 ప్రభాతవార్త*



తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్‌ను నల్లగొండ జిల్లా డాన్సర్లు సద్వినియోగం చేసుకోవాలని సినీ కొరియోగ్రాఫర్ గణేష్‌మాస్టర్అన్నారు. సోమవారం గణేష్‌మాస్టర్‌ను జిల్లా డాన్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసిఘనంగా సన్మానించారు. అనంతరం కమిటి సభ్యులకు మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాతబోయిన శేఖర్ అధ్వర్యంలోఐడి కార్డులను గణేష్ మాస్టర్ చేతులమీదుగా మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు అల్లుగుబెల్లి వెంకట్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ కలకొండ రాము, వీరు, ఏడుకొండలు, హన్మంతు, రాహుల్, శివతదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిని


*మాడుగులపల్లి, జులై 14ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని, ఆపద సమయంలో, అనారోగ్యంతో, ఆర్థికంగా చితికిన పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న ఈ ముఖ్య మంత్రి సహాయనిధి పథకం పేదలకు వరంలాంటిదని, మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి ల సహకారం తో, బొమ్మకల్ గ్రామానికి చెందిన, కందుల యాదమ్మకు మంజరైన 1,60 000 ఒక లక్ష అరవై వేల రూపాయల చెక్కును, జోలం స్వప్న కు మంజరైన 16,000 వేల రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సీనియర్ నాయకులు వడ్డే శ్రీనివాస్ రెడ్డి, మారుతి మీనా రెడ్డి, బొమ్మకంటి సతీష్, కతోజుసతీష్ చారి, పాక వెంకటయ్య ల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచేశారు.

# ప్రభుత్వం హామీలను అమలుపరచి చిత్తశుద్ధిని చాటుకోవాలి

*మిర్యాలగూడ. జూలై 14 ప్రభాతవార్త.*



రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలుపరిచి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని బారాస జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయ సింహ రెడ్డి లతోకలిసి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో స్థానిక సంస్థల బలోపేతానికి ప్రతినెలా నిదు లు కేటాయిస్తూ పర్యావరణ పరిరక్షణతో పాటు, పచ్చదనం పరిశుభ్రత, గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నిధులు కేటాయించింద న్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలు నీటిని మొత్తం ఖమ్మం జిల్లా పాలేరుకు తరలిస్తుంటే మన జిల్లాకు చెందిన భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉన్నప్పటికీ ఈ ప్రాంత రైతులకు సకాలంలో సాగునీరు అందించట్లేదన్నారు. సాగర్ ఆయకట్టుకు నీటి లభ్యత ఉన్నందున త్వరగా సాగునీరు విడుదల చేయాలని, స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు



42!! రిజర్వేషన్ కల్పించి ప్రభుత్వం సత్వరమే స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్న ఏ రంగంలో కూడా ఆశించిన అభివృద్ధి జరగలేదని, పరిపాలన అనుభవం లేని ముఖ్యమంత్రి ప్రభుత్వ పాలనను అస్తవ్యస్తత్వం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, దానా వత్ చిట్టిబాబు నాయక్, బాలాజీనాయక్, ఎండి మోషిన్ అ లి, అన్న భీమోసు నాగార్జున చారి, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి హాథిరాం నాయక్, చౌగాని బిక్షంగౌడ్, మట్టపల్లి సైదులు యాదవ్, కట్ట మల్లేష్ గౌడ్ కృపాకర్ రావు, పూనాటి లక్ష్మీ ...నారాయణ, శ్రీనివాస్ యాదవ్. తిరందాసు విష్ణు, చిర్ర మల్లయ్య యాదవ్, కోదాటి రమ, రవి నాయక్, రవీందర్ నాయక్, గంగుల బిక్షం యాదవ్. బల్లెం అయోధ్య. సాదినేని శ్రీనివా సరావు. ఫయాజ్ తదితరులు ఉన్నారు

# ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

*హుజూర్ నగర్ టౌన్, , ప్రభాతవార్త :*

ప్రజాస్వామ్య విలువలను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ని కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తుంద ని మాజీ జెడ్ పి టి సి, బి ఆర్ ఎస్ నాయకులు కొప్పుల సైదిరె డ్డి అన్నారు. సోమవారం సూర్యా పేట జిల్లా తుంగతుర్తి లో నిర్వ హించే సీఎం రేవంత్ రెడ్డి సభ సందర్భంగా పలువురు బిఆర్ నాయకులను ముందస్తుల అరెస్టు చేసిన సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్లో మాట్లా డతూ ఆదివారం సాయంత్రం నుంచి నియోజకవర్గంలోని బి ఆర్ ఎస్ నాయకుల అక్రమ అరె స్టులు, నిర్బంధాలను ఖండిస్తు న్నామన్నారు. పోరాడి తెలంగా ణ రాష్ట్రాన్ని సాధించుకున్న బి ఆర్ఎస్ నాయకత్వానికి గులాబీ సైనికులకు ఉద్యమాలు పోరా టాలు అరెస్టులు కొత్త కాదని అరెస్టులకు భయపడేది లేద న్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దొంగ హామీల తో భంగపడ్డ నిరుద్యో గులు యువత, విద్యార్థులు ఉద్యోగులు మహిళలు ఆటో కార్మికులు, రైతులే నిలదీస్తారని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు,



బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లం కొండ అమర్, మండల కార్యదర్శి అబ్దుల్ నబీ, షేక్ అలీపాషా మ ల్లెపల్లి నరసింహారావు, సైదులు, దుగ్గి నరసిం హారావు తదితరు లు ఉన్నారు

# సాగర్ నీరు విడుదల చేయాలని వినతి

*నేరేడుచర్ల జూలై 14 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ ఎడమ కాలవ ఆయకట్టు రైత్నాగానికి నీటి విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడమాట్లాడుతూ ప్రస్తుతం సాగర్ ప్రాజెక్టులోనీటి మట్టం 550 అడుగులకు పైగా ఉన్నదని గత దశాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా జూలై నెలలోనే ఐదువందల యాభై అడుగులు నీరు చేరడం పట్ల ఆయన హర్ష వ్యక్తం చేస్తూ ఆయకట్టు పరిధిలో రైతాంగం వరి నారు మళ్ళు సిద్ధం చేసుకున్నారని అయితే గత వారం రోజులుగా తీవ్రమైన ఎండలతో నారుమళ్లు ఎండిపోతున్నాయని వాటి రక్షణ కోసం నీటి విడుదల ఎంతో అవసరంగా భావించి ప్రభుత్వం తక్షణమే నీటి విడుదల చేయాలని కేవలం 1500 క్యూసెక్కులు కాకుండా ఎక్కువ పరిమాణంలో నీళ్లు విడుదల చేయాలన్నారు. చివరి భూములు కూడా నీరు అందాలంటే కనీసం 5000 తీసుకొని విడుదల చేయాలని ఈ సీజన్లో యూరియా కొరత ఉన్నట్లుగా రైతాంగం ఆందోళన చెందుతున్న విషయాన్ని వ్యవసాయ అధికారులు గమనించి యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టాలని బ్లాక్ మార్కెట్కు తరలకుండా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉన్నదని అధిక రేట్లకు యూరియా విక్రయిస్తున్న డీలర్లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ




ధర్నాలో రైతు సంఘం మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యల్ల బోయిన సింహాద్రి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నల్ల మేకల వెంకన్న పంగా నరసింహారావు మాలోతు మంగత జక్కుల అంజయ్య మాతంగి రామకృష్ణ పులిగిల్ల మునెయ్య తదితరులుపాల్గొన్నారు

# విద్యార్థినులకు పెన్నులు పుస్తకాల పంపిణీ

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణానికి చెందిన వాసవి, వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేష నల్ డిస్టిక్ గవర్నర్ రాచకొండ విజయ లక్ష్మి పర్యటన పురస్కరించుకుని సోమవారం పట్టణములోని బాలికల పాఠశాల పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థి నులకు 100 నోట్ పుస్తకాలు, పెన్ను లు వెండి కాయిన్స్ లను బహుకరించారు అలాగే రైస్ మిల్లర్ అసోసియే షన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మి నరసింహారావు ఇద్దరు విద్యార్థి నిలకు రూ 1000 లు, వాసవి సత్రంలో పదిమంది మున్సిపల్ కార్మికు లకు చీరలు బహుకరణ, ఒక పోస్ట్ మాన్, పేపర్ బాయ్ కి సన్మానముతో పాటు పేద ఆర్య వైశ్య మహిళలకు ముగ్గురికి నగదు, ఒకరికి బియ్యంతో పాటు ఇతర నిత్యవసర వస్తువులు, మట్టపల్లి రాజ్యలక్ష్మి గోశాల కి 6 సీలింగ్ ఫ్యాన్లు, వికలాంగ విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిక్కుమల్ల కృష్ణ వెంపటి శబరి, వాసవి క్లబ్ అధ్యక్షులు కరాల పాటి పాపా రావు, కార్యదర్శి వీరవల్లి కొండ లు వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షు రాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటే శ్వర్లు, సెక్రెటరీ ప్రవల్లిక హరీష్, కోశాధికారి లీల రమేష్, ఓరుగంటి నాగేశ్వర రా



వు ఊరే వెంకయ్య, దాస నాగేశ్వరావు, సతీష్, ఆర్ సి జెడ్ సి రాంనరే ష్, కాలంగి నరసింహారావు, మట్టపల్లి శ్రీమన్నారాయణ, బూరుగు శ్రీనివాస రావు, ఉప్పల సతీష్ గుడిపాటి ప్రవీణ్, అత్తు లూరి నరసింహారావు, చిరంజీవి స్వామి గోపి, చేపూరి అనంత రాములు, చేపూరి లక్ష్మణరావు ఇతర సభ్యులు పాల్గొన్నారు

# వైభవంగా సంకష్ట హర చతుర్థి అభిషేకములు,

*మేళ్లచెరువు జూలై 14 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీఅరకల గణపతి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటే శ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియు న్న శ్రీవిఘ్నేశ్వర స్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి దేవాలయంలో సోమవారం సంకష్ట హరచతుర్థి సందర్భంగా మ హన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, పుష్పార్చనలు, లక్ష్మి గణపతి హోమములు, సహస్రనామ అర్చనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, పల్లకీసేవలు, విశేష అర్చనలు, పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రియానగర్‌లో వేంచేసియున్నశ్రీకోదండ రామాలయంలో సహస్రనామ అర్చనలు, అభిషేకములు, పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగెళ్ల శంభిరెడ్డి, చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, సుదర్శనం



ప్రసాదా చార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకున్న ఆర్‌టివో సురేష్‌రెడ్డి

*మేళ్లచెరువు జూలై 14 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమును సోమవారం రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ జిల్లా అధికారి (ఆర్‌టివో) సురేష్‌రెడ్డి దర్శించుకున్నారు. గోత్రనామాలతో అభిషేకములు, పూజలు జరిపించుకున్నారు. ఈ సంద ర్భంగా ఆర్‌టివోను ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో



ఆలయ అధికారులు, అర్చకులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.




## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



*హుజూర్ నగర్ టౌన్, జూలై 14, ప్రభాతవార్త :*

విద్యార్థులు యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువులో రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గుంటుపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మాదకద్రవ్యాల వినియోగం వాటి వల్ల వచ్చే అనర్థాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం విద్యార్థి కౌన్సిలర్ గా నియమితు లైన శ్రీ వై రామమూర్తి పవర్ పా యింట్ ప్రజెంటేషన్ నిర్వహించి న సందర్భంగా ఆయన మాట్లా డుతూ గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకం వలన ఆరోగ్యాలు దెబ్బతినడమే కాకుండా, మానసిక స్థితి చెడిపోయి ఆర్థికంగా నష్టపోయి సమాజం లో చెడ్డ పేరుతో బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మత్తు పదార్థాలు వాడినవారి పరిస్థితులను, ఆరోగ్యస్థితిని వీడియో క్లిప్పింగ్ ల ద్వారా తెలియజేశా రు. ఈ కార్యక్రమం లో సీనియర్ అధ్యా పకులు బ్రహ్మచారి శ్రీని వాస్ రెడ్డి నరసింహారావు, నర సింహ రాజు నాగుల్ మీరా, శోభారాణి, ఉపేంద్ర, హరుణ జ్యోతి, రవిబాబు గ్రంధ పాలకు లు శ్రీకాంత్, పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే పీఆర్ టియు లక్ష్యం



*నేరేడుచర్లజూలై 14 ప్రభాతవార్త*

ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారమె పీఆర్ టియు లక్ష్మణ్ పీఆర్ టియు జిల్లా అధ్యక్షుడు తంగేళ్ల జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ లుఅన్నారు. సోమవారం పీఆర్ టియు నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిర్శించర్లలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల డిఏ, జిపిఎఫ్ బిల్లులు సాధించడం కోసం రాష్ట్ర సంఘం బాధ్యులు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారని, త్వరలో సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పీఆర్ టియు జిల్లా ఉపాధ్యక్షులు చందమల్ల వెంకన్న, మండల అధ్యక్షుడు ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి, నాయకులు బట్టు మధు, మాతంగి సైదులు, చల్లా ప్రభాకర్ రెడ్డి, శివశంకర్, మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి, కట్టా శ్రీనివాస్ రెడ్డి, కందిమళ్ల సైదులు, వీరబాబు, నాగవాణి, బానుమతి, జానకిరాములు, లింగారావు తదితరులు పాల్గొన్నారు

## పరిశుభ్రత పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

*నేరేడుచర్ల జూలై 14 ప్రభాతవార్త*

మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. 100 రోజుల ప్రణాలిక కార్యక్రమంలో భాగంగా 43వ రోజు సోమవారం మున్సిపాలిటీలోని 6వ వార్డులో తడి చెత్త పొడ్డి చెత్త వేరుచేసే విధానం, ఎరువు తయారీ, డెంగ్యూ, మలేరియాపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ తీశారు. అనంతరం మురుగు కాల్వలలో పూడిక తీయించి దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించారు. వాటర్ ట్యాంకుల ద్వార సరఫరా చేసే నీటిని క్లోరిన్ పరీక్షలు చేశారు. రోడ్డు వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. దుకాణ యజమానులు తప్పని సరిగా ట్రైడే లైసెన్స్ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ శ్రీనివాస రావు, మున్సిపల్, వార్డు అధికారులు, ప్రజాప్రతినిధులు, సమభావన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పాడి రైతులందరూ విరివిగా పశుగ్రాసం సాగుచేయాలి

*రాజాపేట, జులై 14 ప్రభాతవార్త*

పశుగ్రాస వారోత్సవాలు ముగింపు కార్యక్రమం సోమవారం రాజపేట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట పశుగ్రాస వారోత్సవ ప్రతిజ్ఞతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ మోతిలాల్ పాల్గొని మాట్లాడుతూ పాడి పోషణ చేసే రైతులందరూ విరివిగా పశుగ్రాసాలు సాగు చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో భాగంగా రైతు సోదరులందరూ పప్పు జాతి పశుగ్రాసాలైన దశరథ గడ్డి, స్టైలు, మునగ, స్వీట్ పొటాటో, సుబాబుల్, లూసెర్న్ అలసంద పిల్లి



పెసర మొదలైన పప్పు జాతి పశుగ్రాసాలను పెంచుకోవాలని సూచించారు. దీని వలన రైతులు దాన ఖర్చు తగ్గించుకొని పాడిపశువులు ఆరోగ్యంగా ఉంటాయని తెలియజేసారు, ఈ కార్యక్రమంలో భాగంగా పశుగ్రాసాల ప్రదర్శన ఏర్పాటు చేసారు . ఇందులో దశరథ గడ్డి స్టైలు శుభాబుల్, స్వీట్ పొటాటో, సూపర్ నేపియర్, న్యూట్రిఫీడ్ వంటి పశుగ్రాసాల క్షేత్రం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో 84 రైతు సోదరులందరికీ దశరథ గడ్డి, న్యూట్రిఫీడ్ విత్తనాలు రైతులకు సరఫరా చేసారు. ఈ కార్యక్రమంలో బోనగిరి ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ కే. గోపిరెడ్డి, డాక్టర్ ఎం. చంద్రారెడ్డి, డాక్టర్ రామచంద్ర రెడ్డి, డాక్టర్ భాస్కర్, రాజపేట మిల్క్ సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్, రాజపేట మిల్క్ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ శేఖర్, కిషన్, ఉదయ్, రామ్ చందర్, శ్రీశైలం, మహేష్, శ్రీకాంత్, ఆదర్శ రైతులు అంజిరెడ్డి ఐలేష్, లింగం పాల్గొన్నారు.

# కాళేశ్వరం నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

*ఆలేరు జులై 14 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కాళేశ్వరం నీళ్లు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని బీ ఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ కు పేరు వస్తదని అక్కస్సుతోనే రేవంత్ రెడ్డి కాళేశ్వరం నీళ్లు విడుదల చేయక రైతుల గోడును పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాలం కాక, రైతులేసిన పంటకు నీళ్లు రాక, పంటలు ఎండిపోయి అరిగోస పడుతుంటే రైతులను పట్టించుకోకపోవడం పట్ల ఆయన మండిపడ్డారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం పూర్తి కాలం నిలవదని ఆయన ఆరోపించారు. రైతులకు రావాల్సిన రైతు భరోసా, రైతుబంధు, 4వేలు ఇవ్వాల్సిన పెన్షన్, చదువుకునే విద్యార్థులకు స్కూటీలు, కళ్యాణ



లక్ష్మి ద్వారా తులం బంగారం మొదలగు పథకాలను తుంగలో తొక్కి కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ ప్రజలతో చెలగాటమాడుతుందని ఆయన మండిపడ్డారు. బీర్ల ఐలయ్య నీళ్ళ ఐలయ్య అని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బీర్ల ఐలయ్య ఏ చెరువులో ఏ కాలువలో తట్టెడు మట్టి తీశాడో చూపించాలని కాంగ్రెస్ వాళ్లకు వస్పరి శంకరయ్య సవాల్ విసిరారు. గత పది సంవత్సరాలుగా కెసిఆర్ కాళేశ్వరం నీళ్లను అందించి తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తే, కెసిఆర్ ఆనవాళ్లను తుడుపేస్తాం, చెరిపేస్తాం రేవంత్ రెడ్డి మాట్లాడడం శోచనీయమని అన్నారు. రేవంత్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే కాళేశ్వరం నీళ్లు విడుదల చేసి తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి, తెలంగాణ ప్రజలకు సుస్థిర పాలన అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలు కేవలం ఎన్నికల ముందు చేయాలె తప్ప సుదీర్ఘ కాలంగా కక్ష సాధింపు ధోరణితో వ్యవహరిస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. కొత్తగా బీసీ నినాదంతో తెలంగాణ ప్రజలను మరో ఒకసారి మోసం చేయాలనే అక్కస్సుతో ఎన్నికల్లోకి వస్తున్నారని, తెలంగాణ ప్రజలు జాగ్రత్తపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో జింకల రామకృష్ణ, పత్తి వెంకటేష్,

# పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజల్లో భరోసా

*ఆలేరు జూలై 14 ప్రభాతవార్త*

ఆలేరు పట్టణ కేంద్రంలో సోమవారం నాడు పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో అనుమానాస్పదంగా సంచరించిన వ్యక్తులపై దీంతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అలాగే కొన్ని ప్రాంతాల్లో దొంగలు పడడంతో, ఈ నేపథ్యంలో ప్రజల్లో భద్రతా భావనను పెంపొందించేందుకు, అలాగే దొంగతనాలను అరికట్టేందుకు ఆలేరు పోలీసులు అప్రమత్తమయ్యారు. సాయంత్రం సమయంలో ప్రధాన రహదారి (మెయిన్ రోడ్), మార్కెట్



ప్రాంతాలు, కాలనీలు తదితర ప్రాంతాల్లో పోలీసులు కాలినడకన పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలను కలుసుకుని మేమున్నాం భయపడవద్దు అనే సందేశాన్ని అందించారు. దొంగతనాలు, చోరీలు, అ అనుమానాస్పందగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్థానిక పోలీస్ అధికారుల ప్రకటనలో పట్టణంలోని ప్రజలు భయపడవలసిన అవసరం లేదనీ, మీరు నిశ్చింతగా ఉండాలని, రాత్రివేళల్లో కూడా పోలీసులు నిరంతర నిఘా కొనసాగిస్తారనీ అన్నారు. ఎవరికైనా అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తులపై వెంటనే 100కి ఫోన్ చేయాలని అన్నారు. ఫుట్ పెట్రోలింగ్ దృశ్యాలు స్థానిక ప్రజల్లో విశ్వాసం పెంచేలా పనిచేశాయి. కొందరు వృద్ధులు, మహిళలు పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడుతూ, ఇలాంటి చర్యలు తరచూ ఉండాలని అభిప్రాయపడ్డారు.

# జాగృతి అధ్యక్షురాలు కవిత దిష్టిబొమ్మ దగ్ధం

*తుర్కపల్లి, జూలై 14 ప్రభాతవార్త*

ాత్తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో సోమవారం జాగృతి అధ్యక్షురాలు కవిత దిష్టిబొమ్మను దగ్ధం చేసి ప్రధాన చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోడూరి కొమరయ్య మాట్లాడుతూ ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయం పై, అతనిపై జాగృతి కార్యకర్తలు దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సీతరాజు, భూసాని వెంకటేష్, సిద్ధంకి మహేష్, గడ్డమీది నిఖిల్ గౌడ్, పనిగట్ల సుదర్శన్ గౌడ్, ఇటుక పల్లి బాల శంకర్, పగిడిపల్లి నరేష్, ఒగ్గు కృష్ణ, పనిగట్ల లక్ష్మణ్ గౌడ్,, సిద్ధంకి మురళి, లోకుల రవి, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు



## యాదగిరి గుట్ట



వార్త

# శ్రీ స్వామి వారిని దర్శించుకున్న ప్రజా సంబంధాల సలహాదారు



*యాదగిరిగుట్ట, జూలై 14 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రోటోకాల్, ప్రజా సంబంధాల సలహాదారులు హర్కార వేణుగోపాలరావు యాదగిరిగుట్ట శ్రీ స్వామి వారిని సోమవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు అర్చకులు ఐఏఎస్ కార్యనిర్వాహణాధికారి వెంకట్రావు ఆధ్వర్యములో దర్శన, ఆశీర్వచన ఏర్పాట్లు చేశారు. ప్రధాన ఆలయంలో శ్రీ స్వామివారి అమ్మవార్ల దర్శనం సందర్భంగా ప్రత్యేక పూజలు అష్టోత్తర స్వర్ణపుష్పార్చన విశేష పూజలు నిర్వహించారు. స్వాగతం పలికిన ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసిన వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసారు. స్వామి వారి చిత్రపటం, లడ్డు ప్రసాదం, స్వామి వారి ఫోటోను ఉప కార్య నిర్వహణ అధికారి దోర్బల భాస్కర శర్మ, ఆలయ అధికారులు అందజేశారు.

# శ్రీ స్వామివారి సేవలో బండ ప్రకాష్



*యాదగిరిగుట్ట, జూలై 14 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ మ్నరసింహస్వామి వారిని సోమవారం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానాలయంలో మొదటగా ధ్వజస్తంభదర్శన అనంతరం స్వయంభువులకు ప్రత్యేక పూజలు చేశారు. అర్చక స్వాములు అష్టోత్తర, సువర్ణ పుష్పార్చనలు నిర్వహించారు. వేద ఆశీర్వచనమండపంలో బండ ప్రకాష్ కుటుంబ సభ్యులకు అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ డిఈఓ దోర్భల భాస్కర్ శర్మ స్వామి వారి చిత్రపటాన్ని, అభిషేక లడ్డు ప్రసాదాన్ని అందించారు.

# రోడ్డుపై భారీకెడ్స్ లను ఏర్పాటు చేసిన ఏఎంసీ చైర్మన్

*తుర్కపల్లి, జూలై 14 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో రోడ్డుపై రద్దీగా వాహనాలు వస్తుండడంతో రోడ్డు దాటి స్కూల్ పిల్లలు వెళ్లడానికి ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి సహకారంతో రోడ్డుపై భారీ కెడ్స్ లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ నారాయణరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, వెలిదే కనకరాజు, జల్తార్ లక్ష్మణ్, చాడ కరుణాకర్ రెడ్డి ,పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు

## పి ఆర్ సి అమలు చేయాలి

*..మోతె జూలై 14 ప్రభాత వార్త..*

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పిఆర్సి అమలు చేయాలని టి ఎస్ యు టి ఎఫ్ జిల్లా కోశాధికారి జి వెంకయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఆయా గ్రామాల లోని పాఠశాలలో ఉపాధ్యాయుల సభ్యత్వ క్యాంపెనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఉపాధ్యాయులకు బకాయి పడిన 5 డిఏ లు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని,గత రెండు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు రావలసిన జిపిఎఫ్, టి ఎస్ జి ఎల్ ఐ పెండింగ్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని,అలాగే ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు నమ్మకాన్ని కలిగించి, హామీ ఇచ్చి ఉపాధ్యాయులు నమోదు పెంచుకున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ పోస్టుల అడ్జస్ట్మెంట్ పేరు మీద ఉపాధ్యాయ పోస్ట్ తీయడం వలన ప్రభుత్వ



పాఠశాలలో చేరిన పిల్లలు వెనుకకు వెళ్ళే అవకాశం ఉన్నదని, కావున 40 పైగా విద్యార్థుల నమోదు ఉన్న పాఠశాలలో సబ్జెక్ట్ కు ఒక ఉపాధ్యాయ పోస్ట్ ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏల శీనయ్య, మండల ప్రధాన కార్యదర్శి డి. నరేందర్, కోశాధికారి డి. శ్రీనివాస్, సీనియర్ నాయకులు బి. పాపిరెడ్డి, బి. చాంప్లా, బి. వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి పోరాటాల గడ్డ. మందుల సామేలు

*. తిరుమలగిరి/తుంగతుర్తి జులై 14 ప్రభాతవార్త*

. తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ కామెంట్స్ తుంగతుర్తి గడ్డ పోరాటాల గడ్డల్లు స్వరకాజ్యం, మారోజు వీరన్న, దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మలు తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి పోరాడారు.గత ప్రభుత్వంలో 2019లో రేవంత్ రెడ్డి మల్కాజ్ గిరిలో ఎంపిగా విజయం సాధించిననాడే బిఆర్ఎస్ పతనం ప్రారంభమైంద తెలంగాణ ఉద్యమకారుడైన నాకు తుంగతుర్తిలో కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే ఇక్కడి ప్రజలు 50 వేల భారీ మెజార్టీతో గెలిపించారు. తుంగతుర్తి నియోజకవర్గానికి ఎస్ ఆర్ఎస్పి చెరువులకు నీరు పోయే కాల్వలు సరిగ్గా లేవు వాటిని మరమ్మత్తు చేయాలిఇండస్ట్రియల్ పార్కు, జూనియర్ కళాశాల మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తికి సిఎం రేవంత్ రెడ్డి మొదటి సారిగా ప్రజల వద్దకు వచ్చారునేడు సిఎంగా మారుమూల తుంగతుర్తికి, గతంలో మందుల సామేల్ ను గెలిపించేందుకు వచ్చారుతుంగతుర్తి గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని అన్నారు 10 సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ రేషన్ కార్డులు, సన్నబియ్యం ఇవ్వలేదుప్రజా పాలన ప్రభుత్వంలో ఈవన్నీ అందుతున్నాయి ఎంపీ తెలిపారు బిఆర్ఎస్ సన్నాసులు పదేళ్ళ పాలనలో ఏ రోజు రేషన్



కార్డు, ఇల్లు కట్టలేదు, సంక్షేమం కోసం ఆలోచించచలేదు ఆయన చెప్పారు ప్రగతిలేని ప్రగతిభవన్ నుండి ఆ నాడు గత సిఎం బయటికి ఎందుకు రాలేదు ఆయన ప్రశ్నించారు ప్రజా ప్రభుత్వంలో సిఎంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు ప్రతీ గ్రామంలో తిరుగుతున్నారుబిఆర్ఎస్ నేతలు చెప్పే మాటలు ప్రజలు నమ్మవగద్దు ఆయన అన్నారు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉంది కార్యకర్తలందరూ సంసిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు మెట్టినిల్లు హుజూర్ నగర్ లో సన్నబియ్యం ఇచ్చిన ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టినిల్లు తుంగతుర్తిలో రేషన్ కార్డులు ఇస్తున్నారు. ఎంపీ తెలిపారు

## బిజెపిది పోరు బాట.. తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారు

*సూర్యాపేట జూలై 14 ప్రభాతవార్త:*

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి మెజారిటి స్థానాలు గెలుచుకుంటుందని బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు రామచంద్ర రావు అన్నారు. సోమవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బాలాజీ గార్డెన్స్ లో రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు అద్యక్షతన జరిగిన సూర్యాపేట జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిజెపి చూస్తున్నారని, ప్రజలు బిజెపి బిజెపి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపికి నాయకులు కార్యకర్తలు పని చేయాలని, ఇకపై బిజెపిది పోరుబాటని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, హామీలు అమలు చేసే విధంగా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిదులు ఇస్తుందని, అనేక పథకాలు కేంద్ర ప్రభుత్వం ద్వారానే అమలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. రేషన్ బియ్యం లో కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని సన్నబియ్యం ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీదని, ఈ సందర్భంగా చెప్పారు. ప్రతి రేషన్ దుకాణాల వద్ద నరేంద్ర మోడీ ఫోటో ఖచ్చితంగా పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో రోడ్లు, మున్సిపాలిటీలో అమృత పథకం ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో నిధులు, రైల్వే లైన్లు జాతీయ రహదారులు,నూతన రైల్వే స్టేషన్లు, వందే బారత్ రైళ్లు ఇలా అనేక అభివృద్ధి పథకాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ములుగులో గిరిజన యూనివర్సిటీకి, వరంగల్ లో విమానాశ్రయం కేంద్రం ఏర్పాటు చేస్తుందని రామగుండం ఎరువుల ప్యాక్టరి , బీబీనగర్ లో ఏయిమ్స్ కేంద్రం ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు . ప్రతి ఒక్క కార్యకర్త కూడా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలతో విసిగిపోయారని బిజెపి ప్రభుత్వం వైపు చూస్తున్నారని, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడుతుందని కేంద్రం నుంచి నిధులు పెద్ద ఎత్తున వస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పోరాటాల జిల్లా చైతన్యవంతమైన జిల్లా తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారని అన్నారు. తెలంగాణలో బిజెపి 40 లక్షల సభ్యత్వాన్ని కలిగి ఉన్న రాజకీయ పార్టీ అని ఉమ్మడి నల్గొండ జిల్లా 2 లక్షల సభ్యత్వం కలిగి ఉందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు బిజెపి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఆ రిజర్వేషన్లకు కేవలం బీసీలకు ఇవ్వాలని అంతేగాని అందులో 10!! ముస్లింలకు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అటువంటి ప్రయత్నాలను బిజెపి అంగీకరించబోదని ఆయన అన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి ఎల్లప్పుడు వ్యతిరేకంగా వుంటుందని ఆయన తెలియజేశారు. కాబట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీ లత రెడ్డి, రెడ్డి, మాజి ఎంపి బూర నర్సయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ప్రభారి రాజమోళి, పోరెడ్డి కిషోర్ రెడ్డి, కడియం రామచంద్రయ్య, సలిగంటి వీరేంద్ర, చలమల్ల నర్సింహ, మరియు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసంద్రం మధ్య రేషన్ కార్డుల ప్రారంభం

*తిరుమలగిరి జూలై 14 ప్రభాతవార్త*

జిల్లా ఇన్ చార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్. సిఎం రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఆయన అన్నారు గత పాలకులు సన్నబియ్యం, రేషన్ కార్డులు ఇవ్వలేదు201423 వరకు బిఆర్ఎస్ పార్టీ నేనే రాజు, నేనే మంత్రి అనేలా పాలన సాగించారు ఆయన తెలిపారు ఏ సంక్షేమ పథకం కావాలన్న రేషన్ కార్డు ఎంతో కీలకం అని అందుకే ఈ రేషన్ కార్డు ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలుపెట్టామని ఆయన చెప్పారు ఏలాంటి రేషన్ కార్డును గత పాలకులు ఇవ్వలేదు,నేటి నుండి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేతు హుజూరాబాద్, మునుగుగోడు లో బై ఎన్నికల్లో తప్ప కొత్త రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వలేదు అని ఆయన తెలిపారు కానీ నేడు రేషన్ కార్డు లేని వారికి, అర్హులందరికి మన కాంగ్రెస్ ప్రభుత్వం 5లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తుంది మంత్రి చెప్పారు దేవాదుల ప్యాకేజీ 6 పనులు నిచిపోయాయి, దీని ద్వారా తుంగతుర్తి, పాలకుర్తి కి స్టేషన్ గన్ పూర్, వర్ధనపేటకు సాగునీరు వస్తాయి ఆయన అన్నారు నల్లగొండ జిల్లాలో మూసీ జలాలు సంపూర్ణంగా ప్రవహించడాని వేముల, వీరేశం బిర్ల ఐలయ్య, అనిల్ కుమార్ రెడ్డిపునాది కానీ కాల్వ మరమ్మతుకు 200 కోట్లు మంజూరు చేశాం మంత్రి తెలిపారు ఈ పనులు త్వరలో ప్రారంభించాలంటే మీరు దగ్గరుండి భూ సేకరణలో ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు సహకరిస్తే భూ సేకరణ పూర్తి చేస్తే బునాదీకానీ కాల్వ ద్వారా తుంగతుర్తికి 20వేల ఎకరాలకు సాగునీరు వస్తాయి ఆయన చెప్పారు. కేతీరెడ్డి ఫీడర్ కు పూడికతీత అవసరం ఉంది. దీని ద్వారా 2వేల ఎకరాలకు సాగునీరు అందుతాయని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది వాళ్ళ హయాంలోనే, కూలింది వాళ్ళ హయాంలోనే మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజిలు నిరుపయోగంగా ఉన్నాయి మంత్రి తెలిపారుఅవీ నిరుపయోగంగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో సూర్యాపేట జిల్లాలో అత్యధిక ధాన్యం ఉత్పత్తి అయ్యింది రబీ, ఖరీఫ్ లో కాళేశ్వరం అన్నారం, సుందిళ్ళ, మేడిగడ్డ ప్రాజెక్టులు నీరుపయోగంగా ఉన్న దేశంలోనే రికార్డు స్థాయిలోనే దాన్యం పండింది ఆయన తెలిపారు తుంగతుర్తి నియోజకవర్గానికి నీటి పారుదల విషయంలో, ఇరిగేషన్ విషయంలో చెరువుల మరమ్మత్తు అవసరం ఉంది. వాటిని మరమ్మత్తు చేయిస్తాం మంత్రి హామీ ఇచ్చారు భీంరెడ్డి నర్సింహా రెడ్డి విరోచిత వీరుడు జన్మించిన గడ్డ తుంగతుర్తి అని ఆయన అన్నారు తుంగతుర్తిని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని మంత్రి మాట ఇస్తున్నా చెప్పారు.




## సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేక

*నాగారం జూలై 14 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి ఆదివారం బహిరంగ లేఖ వ్రాశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయాలని ఆరోపించారు. తక్షణమే ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో వెంటనే అమలు చేయాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు గత రబిలో ఎస్సారెస్పీ ద్వారా నీరు రాకపోవడంతో వేలాది ఎకరాల్లో వరి పంట ఎండిపోయిందని ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించ లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.వానకాల సీజన్ ప్రారంభమైనందున ప్రభుత్వం వెంటనే ఎస్ఆర్ఎస్పి ద్వారా నీటిని విడుదల చేసి ఈ ప్రాంత రైతాంగాన్ని కాపాడాలని కోరారు. నియోజవర్గంలో ఉన్న పెద్ద చెరువులు రిజర్వాయర్ లుగా చేసి తద్వారా ఏడాదికి రెండు పంటలకు సాగునీరు అదే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో బస్సు డిపో తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. నియోజవర్గం లో అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం లేదన్నారు.దీంతో అనేక గ్రామాల ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.

## ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పరిశుభ్రతపై రాజీపడకూడదు

*. సూర్యాపేట జూలై 14 ప్రభాతవార్త*




: పట్టణ పరిధిలోని 37వ వార్డులో కమిషనర్ హన్మంతరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన అవగాహన,సమావేశం.వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పరిశుభ్రతపై రాజీపడకూడదని మున్సిపల్ డీఈ సత్యరావు సూచించారు. మున్సిపల్ కమిషనర్ సిహెచ్.హన్మంతరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక 37వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇళ్ల చుట్టుపక్కల నిలిచిన నీటిని తొలగించడం, దోమల వృద్ధిని అడ్డుకోవడం ద్వారా జలవ్యాధులను నివారించవచ్చని తెలిపారు. తడి, పొడి, హానికర చెత్తను వేరు చేయడం ప్రతి పౌరుడి బాధ్యతని పేర్కొన్నారు. మున్సిపల్ వాహనాలు తరచుగా తిరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తమ చెత్తను బాధ్యతగా ఇవ్వాలన్నారు.వీధుల్లో సంచరించే మూక కుక్కలకు వ్యతిరేకంగా మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటుందని, పెంపుడు జంతువులకు టీకాలు వేయించడం తప్పనిసరని సూచించారు. అలాగే, శిధిల భవనాల్లో నివసించరాదని, భద్రత కోణంలో ఆస్తుల యజమానులు, నివాసితులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది , మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మిస్టరీగా మారిన విద్యార్థినీ ఆత్మహత్య

చౌటుప్పల్, జూలై 14 ప్రభాతవార్త





మేము చదువుకోలే.. మా లెక్క మా బిడ్డలు ఉండకూదన్న లక్ష్యంతో విద్యాబుద్ధులు నేర్చుకుని ఉన్నత శిఖరాలకు ఎదుగుతదని భావించిన తల్లిదండ్రుల ఆశలను విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడంతో మృతురాలి కుటుంబ సభ్యులు రోధనలు ప్రతి ఒక్కరి కంటతడి పెట్టించింది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూఫ్రాన్‌పేటలోని(అంబర్‌పేట బ్రాంచ్)కు చెందిన మహాత్మా జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాలలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన కలకలం సృష్టించింది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం విఠలాపురం గ్రామానికి చెందిన ఊరబావి జయమ్మ-పరుషరాములు కుమార్తె అయిన ఊరబావి సంధ్య(11) ఏప్రిల్ 19, 2025 తేదీన ఐదో తరగతి విద్యాభ్యాసం కోసం సదరు గురుకుల పాఠశాలలో అడ్మిషనన తీసుకున్నారు. సంధ్యను జూన్ 21న పాఠశాల వసతి గృహంలో చేర్పించి తల్లిదండ్రులు వెళ్లిపోయారు. అనంతరం ఈ నెల 5న హోమ్ సిక్ హాలిడేస్ ప్రకటించడంతో సంధ్యతో పాటు తోటి విద్యార్థినీలు వారి వారి ఇండ్లకు వెళ్లిపోయారు. ఇండ్లకు వెళ్లిన విద్యార్థినీలు తిరిగి ఈ నెల 13న పాఠశాల వసతి గృహానికి చేరుకున్నారు. అదే రోజు సంధ్యను సైతం ఆమె తల్లి జయమ్మ తీసుకుని వచ్చి వసతి గృహంలో చేర్పించి వెళ్లిపోయింది. పాఠశాలకు చెందిన తోటి విద్యార్థినీలతో ఆడుతూ.. పాడుతూ కలియ తిరిగిన సంధ్య(11) నిద్రకు ఉపక్రమించడం కోసం పడక తదికి వెళ్లింది. సోమవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో పాఠశాలలో సిబ్బంది రోల్‌కాల్ తీసుకునే సమయంలో సంధ్య ఆచూకీ లేకపోవడంతో ఆందోళనకు గురైన పాఠశాల నిర్వాహకులు ఒకవైపు, తోటి విద్యార్థనీలు మరోవైపు వెతకడం ప్రారంభించారు. అప్పటికే సంధ్య మృతి చెంది పాఠశాల వెనుకవైపు పడిపోవడాన్ని గమనించారు. సంఘటన వివరాలను పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్‌కు, విద్యార్థినీ తల్లిదండ్రులకు, సొసైటీ ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపారు. హుటా హుటీన గురుకుల పాఠశాల జాయింట్ సెక్రటరీ శ్యాంప్రసాద్ విద్యార్థిని చనిపోవడానికి గల కారణాలను సేకరించే పని ప్రారంభించారు. విద్యార్థిని చనిపోయిందన్న సమాచారం తెలుసుకున్న సంధ్య తల్లిదండ్రులు సంఘటన స్థలికి చేరుకుని బోరున విలపిస్తున్న నిరుపేద తల్లిదండ్రుల రోధనలు చూసిన ప్రతి ఒక్కరు కంటతడి పెట్టుకున్నారు. సంధ్య చనిపోవడానికి ఏ ఒక్కరికి నిర్లక్ష్యం ఉన్నట్లు విచారణలో తేలితే బాధ్యులు ఏ స్థాయిలో ఉన్నా శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. సంధ్య చనిపోవడానికి కారణాలు అధికారుల విచారణలో వెలుగులోకి రావాల్సి ఉంది. విద్యార్థినీ మృతి మిస్టరీగా మారడంతో ఛేదించే పనుల్లో స్థానిక పోలీసులు నిమగ్నమయ్యారు. కాగా విద్యార్థిని మృతి చెందిన సంఘటన తెలుసుకున్న చౌటుప్పల్ ఆర్డిఓ వెల్మ శేఖర్‌రెడ్డి వసతి గృహాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. బిసి వెల్ఫేర్ డిసిఓ కె.వెంకట్రావు, ఆర్‌సిఓ స్వప్న, వెంకటేశ్వర్‌రెడ్డిలు విద్యార్థి సంఘాల నాయకులు, తల్లిదండ్రులతో సుదీర్ఘంగా చర్చించారు. మానవతా దృక్పదంతో మృతురాలి కుటుంబానికి బిసి వెల్ఫేర్ సొసైటీ నుంచి రూ.3 లక్షల నగదు, కుటుంబంలో ఒక్కరికి బిసి వెల్ఫేర్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగం, ఇందిరమ్మ ళ్లు మంజూరు చేయాలని, భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండటా ఉంటామని హామీ ఇస్తూ పత్రాన్ని అందజేశారు. తక్షణ సహాయం కింద రూ.20 వేలను అందజేసి మృతదేహాన్ని అంబులెన్స్‌లో మృతురాలి స్వగ్రామానికి తరలించారు.




## హామీల అమలుకు ఐక్యంగా పోరాడుదాం

త్రిపురారం. ప్రభాతవార్త:



రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీల అమలు కొరకు ఐక్యంగాపోరాడుదామని పరస మండలం మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమ వారం మండలంలోని పెద్దదేవు లపల్లి గ్రామంలో పార్టీ ప్రతినిధి బృందంతో కలిసి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, పాక్స్ వైస్ చైర్మన్ గుండె బో యిన వెంకటేశ్వర్లు యాదవ్ తో కలిసి మాట్లాడుతూ అసంబద్ధమైన హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో విఫలమైందన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించక కాంగ్రెస్ కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు, రాయితీ రుణాలు తదితరములు అందుతున్నా య న్నారు. చేయూత పథకంలో పెన్షన్ల పెంపు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇం డ్లు, రైతు భరోసా రుణమాఫీ అందించాలని వారి డిమాండ్ చేశారు. ప్రజలకు అండగా బారాస ఎల్లప్పుడూ ఉంటుందని ప్రజలెవరూ అధైర్య పడకుండా ప్రభుత్వంపై పోరాడుదామ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కామర్ల జానయ్య, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మజ్జిగపు వెంకట్ రెడ్డి, కలకొండ వెంకటేశ్వర్లు, బైరం కృష్ణ, ధైద రవి, జంగిలి శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

సంస్థాన్‌నారాయణపురం, జూలై 14 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో కామన్ సర్వీస్ సెంటర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఆధ్వర్యంలో గ్లోబల్ కంటి ఆస్పత్రి చౌటుప్పల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారుగా 200 మందికి పైగా ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు సిల్వర్ సైదులు మాట్లాడుతూ మన శరీరంలో అతి ముఖ్యమైన జ్ఞానేద్రియాల్లో ఒకటైన కళ్లను ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు సిలివేరు సైదులు, సాయి, సింగం కృష్ణ, రవి, లింగస్వామి, వెంకటేష్, కంటి ఆస్పత్రి సిబ్బంది తదితరులున్నారు.

## తప్పిన పెను ప్రమాదం

చౌటుప్పల్, జూలై 14 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలో సోమవారం సాయంత్రం కంటైన్ లారీ బీభత్సం సృష్టించింది. బ్రేకులు ఫెయిల్ కావంతో ఆర్టీసి బస్టాండ్ వద్ద సర్వీసు రోడ్డులోకి ఒక్క సారిగా దూసుకరావడంతో ద్విచక్ర వాహనం, పూలకొట్లు ధ్వసం అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన పూలవ్యాపారులు అక్కడి నుంచి తప్పించుకున్నారు. కంటైనర్ లారీ సృష్టించిన విధ్వంసంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.



# ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే

## ఈ నెల 17న సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల

ప్రభాతవార్త :నాగార్జునసాగర్

ఆయకట్టుకు నీటిని విడుదల చేసేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తుంది. అంతా పరిస్థితి అనుకూలంగా ఉంటే ఈనెల 17న సాగర్ ఎడమ కాలువ కు సాగునీరును అందించేందుకు అధికార యంత్రాంగం సిద్ధం అవుతున్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే అధికార యంత్రాంగం అనుకున్నట్లుగా నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నట్లుగా తెలిసింది. జూన్ చివరి వారం వరకు సాగర్ శ్రీశైలం రిజర్వాయర్ లో అనుకూలమైన పరిస్థితులు లేకపోవడంతో ఈ ఏడాది ఖరీఫ్ కి సాగునీరు అందుతుందా అనే విషయంపై రైతాంగం ఆందోళన చెందారు. వరుణుడు కరుణించి ప్రకృతి తన ప్రతాపం చూపించడంతో కృష్ణ ఎగువ ప్రాంతంలో విపరీతంగా వర్షాలు కురిసి పెద్ద ఎత్తున వరద కృష్ణ నదికి చేరింది. గత పది రోజులుగా శ్రీశైలం రిజర్వాయర్ కు పెద్ద ఎత్తున వరదరావడంతో దాదాపు శ్రీశైలం రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువయ్యింది. దీంతో శ్రీశైలం గేట్లు ఎత్తి సాగర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల చేశారు. ఆ వరదంతా రావటంతో సాగర్ రిజర్వాయర్ లో కూడా జలకళ ప్రారంభమైంది. సోమవారం ఉదయం 6 గంటల వరకు అధికార వర్గాల సమాచారం మేరకు శ్రీశైలం రిజర్వాయర్ లో పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, 883.2 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి మట్టం 215 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 205.66 టీఎంసీలకు చేరింది. శ్రీశైలం రిజర్వాయర్ కు ఇన్ ఫ్లో 69,013 క్యూసెకలు నీరు వచ్చి చేరుతుంది. అవుట్ ఫ్లో 95,611 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ రిజర్వాయర్ కు శ్రీశైలం నుంచి 67,713 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. సాగర్ రిజర్వాయర్ లో పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా సోమవారం ఉదయం 6 గంటల వరకు 552. 3 అడుగులకు చేరింది. మొత్తం 312 టీఎంసీలకు గాను 214.874 టీఎంసీల నీరు వచ్చి చేరింది. సాగర్ నుంచి అవుట్ లో పవర్ హౌస్, ఎస్ ఎల్ బి సి ద్వారా 3632 క్యూసెక్కులు విడుదలవుతుంది. దీంతో ఆయకట్టుకు నీటిని విడుదల చేసే అవకాశం ఏర్పడింది. సాగర్ రిజర్వాయర్ కు మరో వారం రోజులు ఇదేవిధంగా ఇన్ ఫ్లో వస్తే పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుతుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ మేరకు అధికార యంత్రాంగం నీటి విడుదల విషయంపై పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నతాధికారులకు పంపించినట్లు సమాచారం. నివేదిక ఆధారంగా ప్రభుత్వం నీటి విడుదలపై నిర్ణయం తీసుకుంటే ఈనెల 17వ తేదీన ఎలాంటి ఆటంకం లేకుండా సాగర్ ఎడమ కాలువకు సాగునీరు విడుదలయ్యే అవకాశం ఉందని సంబంధిత అధికారుల ద్వారా తెలిసింది. ఆయకట్టు రైతాంగం ఎప్పటికప్పుడు రిజర్వాయర్ల విషయం పై సమాచారం తెలుసుకొని ఖరీఫ్ సాగుకు పూర్తిస్థాయిలో సిద్ధం అయ్యారు. సూర్యాపేట జిల్లాలోని ఎడమ కాలువ పరిధిలో 26 వరకు మేజర్లు ఉన్నాయి. ఇటీవల అవసరాల కోసం ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ కు సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేశారు. దీంతో ఎడమ ప్రధాన కాలువ లో జరుగుతున్న వివిధ పనులు నిలిపివేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సాగర్ ఎడమ ప్రధాన కాలువకు శనివారం నీటి విడుదలను పూర్తిగా నిలిపివేశారు. మళ్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే నీటిని విడుదల చేయనున్నట్లు తెలిసింది. గత కొద్దిరోజులుగా సాగర్ ఎడమ కాలువ పరిధిలోని జాన్ పహాడ్, ముక్త్యాల మేజర్ల పరిధిలో లైనింగ్ డ్రైనేజీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. అంతా అనుకున్నట్టు ఈనెల 17న నీటి విడుదల ఖరారు అయితే ఈ మేజర్ల పరిధిలో పనులు నిలిచిపోతాయి. నీటి విడుదల సమయాన్ని రెండు రోజుల ముందే ప్రకటించే అవకాశం ఉండటంతో మేజర్ల పరిధిలో పనులు జరుగుతున్న ప్రాంతంలో ఉన్న మెటీరియల్ తొలగించుకునే అవకాశం ఉంటుంది. సాగర్ ఎడమ కాలవ పరిధిలో ప్రధానంగా ఆయకట్టు ఎక్కువగా ఉన్న మేజర్ లు రాజవరం, ముల్కల కాల్వ, జాన్ పహాడ్, సర్వారం, ముక్త్యాల, కొత్తగూడెం (అనంతగిరి మండలం) ఉన్నాయి. నీటి విడుదలకు సంబంధించి పూర్తిస్థాయి సమాచారాన్ని ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. ఒకవేళ ఎడమ కాలువకు రెండు మూడు రోజుల్లో నీటిని విడుదల చేస్తే మేజర్ కాలువల వద్ద జరుగుతున్న పనులు నిలిచిపోతాయని, సంబంధిత కాంట్రాక్టర్ పనులకు సంబంధించిన మెటీరియల్ను తరలించుకునేందుకు రెండు రోజులపాటు సంబంధిత మేజర్ కు నీటి విడుదల చేయకుండా అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన కోసం వేచి చూడాల్సిందేనని ఆయన వివరించారు.

# భూ సమస్యలను పరిష్కరించేందుకు దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు**

*గుండాల ,జూలై 14(ప్రభాతవార్త*



రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పాత రికార్డుల ఆధారంగా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలనియాద్రాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం గుండాల మండల తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి, రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చే రైతులకు సావధానంగా సమాధానం చెప్పి సమస్యలు పరిష్కరించే దిశగా చొరవ చూపాలని స్థానిక రెవిన్యూ అధికారులను ఆదేశించారు . ముక్కుబడి సమాధానం చెప్పకుండా సమస్య పరిష్కారమయ్యే విధంగా చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యలను పరిష్కరించాలని లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కారం అయ్యే సమస్యలను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులను పరిశీలిస్తూ లవాణి పట్టాను పాత రికార్డుల ఆధారంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాక క్లియర్ చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును భూభారతిలో నమోదు చేయాలన్నారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు దారి చేయాలన్నారు. సమస్యలు పెండింగ్ లేకుండా పరిష్కరించి ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలన్నారు.అనంతరం గుండాల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎంత వరకు పూర్తయ్యాయని కలెక్టర్ ఎంపీడీవో ను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మా గ్రామంలో ఇసుక కావాలిని ,ఒక లబ్ధిదారుడు వచ్చి అడగగా వాళ్ల గ్రామానికి మోటకొండూర్ మండలానికి దగ్గరగా ఉంటుందని తెలుసుకొని మోటకొండూర్ మండల తహసీల్దార్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. సిమెంట్ అధిక ధరకు అమ్ముతున్నారని తెలుసుకొని సంబంధిత డీలర్ ని పిలిచి సిమెంటు ఫ్యాక్టరీ సేల్స్ మేనేజర్ తో మాట్లాడి తక్కువ ధరకు ఇవ్వాలని తెలిపారు. పేద ప్రజలకు సహాయం చేసే ఎంతో మేలు జరుగుతుందన్నారు. కలెక్టర్ వెంట ఎండిఓ దేవేందర్ రావు,తాసిల్దారు ఎస్ .హరికృష్ణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బీఎల్ఓలకు శిక్షణా తరగతులు



*ఆత్మకూరు(ఎం), జూలై 14 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బూతు స్థాయి అధికారులకు ట్రైనర్స్ శిక్షణ ఇచ్చారు. సోమవారం 34 మంది బీఎల్ఓలకు ఓటరు నమోదు డోర్ టూ డోర్ సర్వే ట్రైనింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతీ పౌరుడు కచ్చితంగా ఓటును కల్గి ఉండాలని ఓటు జాబితాలో ఏవైనా పొరపాట్లు ఉన్నట్లు అయితే సరి చేసుకోవడానికి డోర్ టూ డోర్ సర్వే లో పూర్తి స్థాయిలో విచారించి పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సఫియోద్దీన్ , ఆర్.ఐ లు మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్లు హరినాథ్ రెడ్డి, వెంకటేష్, దినేష్ కుమార్, రాజు, ఎస్ జీటి తిరుపతి రెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కొండమడుగులో వర్షాల కోసం వరద పాశం

*బీబీనగర్, జూలై 14 ప్రభాతవార్త:*



మండలంలోని కొండమడుగు గ్రామంలో వానమ్మ... వానమ్మ... వానమ్మ ఒక్కసారైనా వచ్చి పోవమ్మా అంటూ మహిళలు పాటలు పాడుతూ కాముడు ఆడుతూ వరుణదేవుడిని వేడుకున్నారు. గ్రామస్తులు అనంతరం ఆంజనేయ స్వామి ఆలయంలో జలాభిషేకం నిర్వహించి వరుణదేవుడి కరుణ కోసం బండపై పాయసం పోసి వానలు కురవాలి పంటలు సమృద్ధిగా పండాలని వినూత్న రీతిలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజ్, మాజీ సర్పంచ్ శివగల్ల ఇస్తారి, జల్లి అంజయ్య, మాదిరెడ్డి శివరాంరెడ్డి, కడెం జంగయ్య, జశ్వంత్ సింగ్, ఉప్పల గోపాల చారి, కడెం రాజ మల్లేష్ ముదిరాజ్, శ్రీకాంత్, ఆంజనేయులు, వట్నాల వెంకటేష్, కనకబోయిన కన్యాకుమారి,మాదిరెడ్డి మంజుల, శివలక్ష్మి, చంద్రగాని ఇందిరమ్మ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## పల్లె కళలను ప్రోత్సహిద్దాం

*మిర్యాలగూడ. జూలై 14 ప్రభాతవార్త:*

గ్రామాలలో అంతరిస్తున్న సంప్రదాయ సాంస్కృతికళ లను ప్రోత్సహిద్దామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూది రెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామానికి చెందిన బిఎల్ఆర్ చేయూత పథకంలో భాగంగా గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నూ దిరెడ్డి శేఖర్ రెడ్డి విజయ దుర్గ భజన మండలి మహిళా సభ్యులకు పదివేల రూపాయలు విలువైన భజన చెక్కలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సేవ ని రతి తో చేపట్టిన పలు సామాజిక కార్యక్రమాల స్ఫూర్తితో అంతరించిపోతున్న పల్లె కళలను ఆదరించేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం బి ఎల్ ఆర్ బ్రదర్స్ ను భజన మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్. అయ్యప్ప, తాళ్ల సీతారాం రెడ్డి, కళ మ్మ. శాగం ధ నమ్మ, మల్లమ్మ, స్వప్న, లింగమ్మ, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు శాస్త్రీయంగా చేపట్టిన కుల గణన ఆధారంగా తేలిన గణాంకాల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల నిర్వహించి హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం క్షీ రాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి తో కలిసి మండల పార్టీ అధ్యక్షులు ముడిమా ళ్ళ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ నల్గొండ లోకసభ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుం దూరు జయ వీర్ రెడ్డి ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించడం పట్ల బీసీల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపగాని శ్రీనివాస్, నరేందర్, అనంతరెడ్డి, అనుముల వెంకట్ రెడ్డి, కలగాని శ్రవణ్, కసిరెడ్డి నరేష్,పి బి శ్రీనివాస్, అంబటి సోమయ్య, గట్టు యాదగిరి, ధనవత్ పద్మ, వెంకట్ రాం నాయక్, పిబి రవి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తులను పునరుద్ధరించాలి.

*త్రిపురారం. ప్రభాతవార్త:*



ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో సమర్పించిన దరఖాస్తులలో ఆన్లైన్ కాని దరఖాస్తులను వెంటనే అంతర్జాలంలో నమోదు చేయాలని జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు అంబటి సోమయ్య సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ని కోరారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో సుమారు 150 కుటుంబాల ప్రజా పాలన దరఖాస్తులు అంతర్జాలంలో నమోదు కానందున గ్యాస్ సబ్సిడీ, గృహలక్ష్మి పథకం కింద ఉచిత విద్యుత్ జీరో బిల్లు, ఇద్దరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు రాక తీవ్రంగా నష్టపోతున్నార న్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెంటనే అవసరమైన చర్యలు చేపడతామన్నారు.

## ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేయాలి

*. త్రిపురారం. ప్రభాతవార్త:*

ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు చేరువ చేసే దిశలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పద్మ అన్నారు. మండలంలోని పెద్దదేవు లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించి, ఔట్ పేషంట్ల నమోదు, అందిస్తున్నమందులు, వై ద్య సేవ లు, సీజనల్ వ్యాధుల వ్యాప్తి నిరోధానికి చేపడుతున్న చర్యలు, వాటిపై ప్రజలకు కల్పిస్తున్న అవగాహన తదితర అంశములను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామాలను సందర్శించి అంటు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, పరిసరాలపరిశుభ్రత, క్షయ నివారణ తదితరములు పై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన వైద్యసేవలు ది చాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రి యాంక, సూపర్వైజర్ కిరీబాయి, స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పల్లె కళలను ప్రోత్సహిద్దాం



*మిర్యాలగూడ. జూలై 14 ప్రభాతవార్త:*

గ్రామాలలో అంతరిస్తున్న సంప్రదాయ సాంస్కృతికళ లను ప్రోత్సహిద్దామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూది రెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామానికి చెందిన బిఎల్ఆర్ చేయూత పథకంలో భాగంగా గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నూ దిరెడ్డి శేఖర్ రెడ్డి విజయ దుర్గ భజన మండలి మహిళా సభ్యులకు పదివేల రూపాయలు విలువైన భజన చెక్కలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాల గూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సేవ ని రతి తో చేపట్టిన పలు సామాజిక కార్యక్రమాల స్ఫూర్తితో అంతరించిపోతున్న పల్లె కళలను ఆదరించేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అనంతరం బి ఎల్ ఆర్ బ్రదర్స్ ను భజన మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్. అయ్యప్ప, తాళ్ల సీతారాం రెడ్డి, కళ మ్మ. శాగం ధ నమ్మ, మల్లమ్మ, స్వప్న, లింగమ్మ, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య కోరల్లో బొమ్మలరామారం

**టైర్ల కంపెనీలతో అనారోగ్యానికి గురవుతున్న ప్రజలు.**

**ఇటువైపు చూడని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్**


**ఉన్న టైర్ల కంపెనీలతో తట్టుకోలేకపోతున్న జనాలు**

**కొత్త టైర్ల కంపెనీ పర్మిషన్ ఇవ్వడం విడ్డూరం.**



*.బొమ్మలరామారం జూలై 14 ప్రభాతవార్త*

: కాలుష్యకరంలో బొమ్మలరామారం మండలం కేంద్రం మరియు రంగాపూర్ గ్రామాలు పూర్తిగా కాలుష్య కోరల చిక్కుకుపోయాయి టైర్ల కంపెనీల విచ్చలవిడి టైర్లు కాల్చడం ద్వారా వచ్చే కార్బన్డయాక్సైడ్ పీల్చుకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు సాయంత్రం వేళలో తీవ్రంగా దుర్వాసన రావడంతో గాలి పీల్చుకోలేక పక్క ఊరు పరిగెడుతున్నారు పల్లె వాతావరణము అంటే పకృతికి ఆనుకొని ఉంటదని అలాంటి వాతావరణంలో ఇలాంటి టైర్ల కంపెనీల ద్వారా కాలుష్యకోరల్లో పకృతి చిక్కుకొని గాలి కాలుష్యం వ్యాప్తి చెంది ఆక్సిజన్ స్థాయిలను తగ్గించి కార్బన్ డయాక్సైడ్ స్థాయిలను పెంచుతుంది వాయు కాలుష్యం అంటే ఏంటి...?గాలిలో హానికరమైన పదార్థాలు చేరడం, దీని వలన మానవులు, జంతువులు మరియు మొక్కలకు హాని కలుగుతుంది. ముఖ్యంగా, కాలుష్య కారకాలు గాలి నాణ్యతను తగ్గిస్తాయి మరియు ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి. వాయు కాలుష్యం కావడానికి ముఖ్యమైన అంశాలుసల్ఫర్ డయాక్సైడ్,





నైట్రోజన్ ఆక్సైడ్, కార్బన్ డయాక్సైడ్, మీథేన్, కణ పదార్థం పీఎం టు .5, పి ఎం 10మరియు ఓజోన్ పోరా ధ్వంసం కావడానికి టైర్లు రీసైకిలింగ్ చేయడం ద్వారా వచ్చే వాయు కాలుష్యంతో ఓజోన్ పొర పూర్తిగా ధ్వంసం అవుతుంది కాలుష్యంతో ఆరోగ్య సమస్యలు :శ్వాసకోశ సమస్యలు ఆస్తమా, బ్రోన్కైటిస్, గుండె జబ్బులు, క్యాన్సర్ మరియు చర్మ సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే, వాతావరణ మార్పులు మరియు పర్యావరణానికి పూర్తిగా ఆటంకం కలుగుతుంది.టైర్లను కాల్చడం వల్ల మానవ ఆరోగ్యం మరియు చుట్టుపక్కల పర్యావరణంపై అనేక ప్రతికూల ప్రభావాలు ఉంటాయి. టైర్లను కాల్చడం ద్వారా వాయు కాలుష్యంటైర్లు తగలబెట్టడం వల్ల గాలిలోకి గణనీయమైన మొత్తంలో విషపూరిత కాలుష్య కారకాలు విడుదలవుతాయి. ఈ కాలుష్య కారకాలలో సల్ఫర్ డయాక్సైడ్.నైట్రోజన్ ఆక్సైడ్లు. కార్బన్ మోనాక్సైడ్ అస్థిర సేంద్రియ సమ్మేళనాలు మరియు పీఎం 2.5 అని పిలువబడే సూక్ష్మ కణాలు సహా కణ పదార్థం పీఎం విడుదలై ఓజోన్ కొరకు దెబ్బతీసి గాలిలో ఆక్సిజన్ లెవెల్ తగ్గిస్తాయి.టైర్లను కాల్చడం వల్ల వచ్చే ఉద్గారాలలో భారీ లోహాలు సీసం, కాడ్మియం మరియు పాదరసం వంటివి పాలీసైక్లిక్ సుగంధ హైడ్రోకార్బన్లు డయాక్సిన్లు మరియు ఫ్యూరాన్లు వంటి అనేక రకాల హానికరమైన పదార్థాలు గాలిలో కలుస్తాయి ఇలా కలవడం ద్వారా క్యాన్సర్ కారకాలుగా ఉండే వాయు విడుదలవుతుంది మరియు శ్వాసకోశ, గుండెపోటు ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధి ఆస్తమా వంటి రోగాలు వస్తాయి. భూమి మరియు నీటి కాలుష్యం జరుగుతాయి టైర్ దహనం నుండి వచ్చే పదార్థాలు ఎక్కువ గాలిలో ఉండడం వల్ల.ఎక్కువ కాలం గురికావడం వల్ల ఉబ్బసం, బ్రోన్కైటిస్ మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి శ్వాసకోశ వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.భూమి మరియు నీటి కాలుష్యంటైర్లను కాల్చడం వల్ల వచ్చే బూడిదలో సమీపంలో ఉన్న భూమిపై మరియు నీటి వనరులను కలుషితం చేసి విషపూరిత పదార్థాలు తయారై అవి తాగిన పశువులు జంతువులు రోగాల బారిన పడి చనిపోతాయి... కొత్త టైర్ల కంపెనీ పర్మిషన్ ఇవ్వడం విడ్డూరం : బొమ్మలరామారం రంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నాగేంద్ర టైర్ల కంపెనీ మరియు అమర్ టైర్ల కంపెనీ ఉండగా కొత్తగా టైర్ల కంపెనీ ఏర్పాటు కోసం ఉన్న గ్రామ సెక్రెటరీ ఇన్చార్జి అధికారి కలిసి నూతన టైర్ల కంపెనీకి పర్మిషన్ ఇవ్వడం విడ్డూరం ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులకు మాత్రం అవేవీ పట్టనట్టు గ్రామ సభ పెట్టి మరి కొత్త టైర్ల కంపెనీ పర్మిషన్ ఇవ్వడం విడ్డూరమని ప్రజలు అంటున్నారు అభివృద్ధి పేరుట ఏవో సాకులు చెప్పి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే కంపెనీలకు పర్మిషన్ ఇవ్వడం ఏంటో అని ప్రశ్నిస్తున్నారు... పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు అడగ అసలు వాసనే రావడం లేదని మేము చూశామని మీరు పదే పదే ఫోన్ చేసి మమ్ములను విసిగించోద్దని ఫోన్లో దురుసుగా మాట్లాడుతున్నారు..... వెంటనే జిల్లా కలెక్టర్ ఇట్టి విషయంపై స్పందించి మాకు న్యాయం చేయాలని ఈ టైలర్ కంపెనీలు ప్రజా ఆవాసాల మధ్య కాకుండా ఎక్కడో దూరంలో ఉండే విధంగా చూడాలని కొత్తవాటికి పాతవాటికి ఉన్న లైసెన్స్ రద్దుచేసి కంపెనీలు ఇక్కడ ఉండకుండా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు...

# ఇళ్ల నిర్మాణానికి చేయూతనివ్వాలి

*భువనగిరి ,జులై 14 ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇటుక, ఇసుక, కంకర, ఇనుము,సిమెంట్ తదితర మెటీరియల్ సాధ్యమైనంత వరకు తక్కువ ధరలకు ఇవ్వాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు లు కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఇటుక బట్టి యాజన్యులు, ఇసుక డీలర్లు,మేస్త్రీలు, సిమెంటు డీలర్స్, స్టోన్ క్రషర్స్ యాజమానులు, ఐరన్ , స్టీల్ ఇండస్ట్రీ షాపుల యాజమానులతో అదనపు కలెక్టర్లు సమావేశం నిర్వహించి చర్చించారు. పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి సంబంధిత యాజమానులు, డీలర్లు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవసరమైన మెటీరియల్ తక్కువ ధరలకు ఇచ్చి సహకరించాలన్నారు. మీ యొక్క మండలాల్లో ఆర్డీవో,తహసిల్దార్, ఎం.పి.డి. ఓ , సంబంధిత అధికారుల సమక్షంలో అందరూ తీర్మానం చేసిన రేటుకు అమ్మే విధంగా చూడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు లబ్ధిదారులకురూ. 5 లక్షలు మంజూరు చేస్తున్నందున తదనుగుణంగా నిర్ణిత ఖర్చులో మెటీరియల్ కొనుక్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇంటి నిర్మాణం కొరకు అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారులకు వీలైతే అప్పు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సహకారం అందించాలన్నారు. బేస్మెంట్ పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం లక్ష రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. మేస్త్రీలు కూడా వీలైనంత తక్కువ ధరకే పేద ప్రజలకు ఇల్లు కట్టాలని సూచించారు. పేద కుటుంబాల ఇండ్ల నిర్మాణం కోసం సహాయం చేస్తే ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మేస్త్రీలు కూడా మీ వంతు సహకారం అందించాలన్నారు.సమావేశంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, హౌసింగ్ బిడి విజయసింగ్, ఏడి మైనింగ్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు

*ఆత్మకూరు(ఎం), జూలై 14 ప్రభాతవార్త:*

ప్రభుత్వం భూమి అని తెలిసినా కూడా ఓ ప్రైవేటు వ్యక్తి ఆ భూమిలో యథేచ్ఛగా అక్రమ ఇంటి నిర్మాణాన్ని చేపడుతున్నాడని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎడిషనల్ కలెక్టర్ భాస్కరరావుకి వినతి పత్రం అందజేశారు. సోమవారం మండల కేంద్రంలోని వీళ్ళచెరువు ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాడని జిల్లా కలెక్టర్ ప్రజావాణి వినతి పత్రం అందజేశారు. వీళ్ళ చెరువు ప్రభుత్వ భూమి సమీపంలో హిందూ దేవాలయాలు పెద్దమ్మ గుడి, బీరప్ప గుడి, బ్రహ్మంగారి గుడి, బతుకమ్మ కుంట, పార్కింగ్ స్థలంగా గతంలో కేటాయించడం జరిగిందన్నారు. ఆ ప్రభుత్వ స్థలంలో గతంలో ఇల్లు లేకున్నా ఖాళీ స్థలానికి బీరప్ప గుడి బై సర్వేనెంబర్ వేసి ఇంటి నెంబర్ ఇవ్వడం జరిగిందన్నారు. అట్టి భూమిలో అక్రమ నిర్మాణాలను చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. 713 సర్వేనెంబర్ పూర్తిగా ప్రభుత్వ భూమి ఈ సర్వే నెంబర్ కు ఇంటి నెంబర్ ఇచ్చిన కార్యదర్శి పై, ఇల్లు లేని ఇంటి నెంబర్ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, ఇంటి నెంబర్ లేని స్థానికేతరులకు ఇల్లు మంజూరు చేసిన అధికారిపై చర్య తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజ కాశీనాథ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చందా మహేందర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి, ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడి సాగర్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటయ్య, బూత్ అధ్యక్షులు రాగటి మచ్చగిరి, సాయి రెడ్డి, చంద్రారెడ్డి, కే నరసింహా, బిజెపి నాయకులు ఆకుల రవీందర్, ఎండి అబ్బాస్, గాడిపెల్లి ఉదయ్ కుమార్, బండారు సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

